


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 276 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 9 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :276 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 9 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

### హాట్ మెటల్ పడి 9మంది సజీవ దహనం

- హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

- మిగతా 2లో



### ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్

## నోటీసులివ్వండి

### అధికారులకు పవన్ ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:** గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఘ్రుఖ్రుఅ ఖ్రుశ్రీఖ్రుఅ) కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూలాను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో పవన్ సమీక్షించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందని పవన్ కల్యాణ్ చెప్పారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకోసారి నమూనాలు

- మిగతా 2లో



## సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- అధికారం కోసం జగన్ ఎన్ని అడ్డదార్లు తొక్కేందుకైనా సిద్ధపడతారన్న కేశవ్
- గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్టీలో గ్రూపులు కడితే పతనం తప్పదని శ్రేణులకు హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. వైసీపీ అధినేత జగన్ ప్రజాస్వామ్యవాది కాదని, అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ లీగల్ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని.. కానీ జగన్ మాత్రం ప్రతిరోజూ లైన్ దాటుతుంటారని ఆరోపించారు. “సిగరెట్ తాగడం ఆరోగ్యంపై ఎంత ప్రభావం చూపుతుందో.. సమాజానికి వైసీపీ అంతకంటే

- మిగతా 2లో

## పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న
- గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదంటూ ఫైర్
- ఆక్వా రైతులకు అండగా ఉంటాం.. కేంద్రంతో మాట్లాడుతున్నామని భరోసా

**పెన్ పవర్ డెస్క్:** పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

**భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు**

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో




గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. “మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు” అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ

- మిగతా 2లో

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- టీడీపీ అభ్యర్థులుగా సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ
- అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- అభ్యర్థులను శనివారమే ప్రకటించి బీ-ఫారాలు అందించిన చంద్రబాబు
- మిత్రపక్షం జనసేన తరఫున లింగమనేని రమేష్ కూడా నామినేషన్

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన



- మిగతా 2లో

## ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం 35కి పెరిగిన మృతులు..

### సునామీ హెచ్చరికలు జారీ




**పెన్ పవర్ డెస్క్:** దక్షిణ ఫిలిప్పీన్స్ ను సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి మృతుల సంఖ్య 35కి పెరగ్గా.. దాదాపు 200 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. మరోవైపు, తీరప్రాంతంలోని పలు నగరాల్లో ఆస్తి నష్టం సంభవించింది. ఈ భూప్రకంపనలకు జనరల్ శాంటోస్ నగరం వణికిపోయింది. ఈ నగరంలో 7 లక్షల మంది జనాభా ఉంటారు. ఇక్కడ ట్యూనా ప్రాసెసింగ్ పరిశ్రమ చాలా పెద్దది. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయం కూడా తీవ్రంగా దెబ్బతింది. తాజాగా సంభవించిన ప్రకృతి విలయాన్ని గత కొన్ని దశాబ్దాల్లో ఫిలిప్పీన్స్‌ను

- మిగతా 2లో


## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి
- రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య



- మిగతా 2లో


## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



- కేసీఆర్ పంథాలోనే రేవంత్ నడుస్తున్నారని ఎద్దేవా
- పాలమూరు ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదని ధ్వజం
- జాతీయ హోదాపై కాంగ్రెస్ ఆరోపణల తిరస్కరణ
- కిషన్ రెడ్డిని పొలిమేరల్లోకి రానివ్వబోమన్న రేవంత్ వ్యాఖ్యలపై ధ్వజం
- తెలంగాణ ఏమైనా రేవంత్ జాగీరా అంటూ మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:** పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ ఈ ప్రాంత ప్రాజెక్టుల కోసం పోరాడలేదని విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నడిచిన దారిలోనే రేవంత్ సైతం పయనిస్తున్నారని..

- మిగతా 2లో



## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

### తక్షణమే దాడులు ఆపాలన్న భారత్

- పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు
- అంతర్జాతీయ సమాజానికి ఆందోళనకరమన్న భారత్
- దాడులు ఆపాలని సూచన
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన
- దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని హితవు

**పెన్ పవర్ డెస్క్:** పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన క్షిపణి దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ సమాజానికి అత్యంత ఆందోళనకరంగా మారాయని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో

- మిగతా 2లో




# జనసేనలో ఆపరేషన్ క్లీన్.. క్రమశిక్షణపై పవన్ ఫోకస్

ఏపీలో అధికార కూటమి ప్రభుత్వంలో కీలకమైన భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీలో ఇప్పుడు సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి, ఉపముఖ్యమంత్రిగా ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాలా కాలం తర్వాత తన సొంత పార్టీని చక్కదిద్దుకునే పనిని ప్రారంభించారు. పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన పవన్ కొద్దిరోజులుగా ఆ అంశంపై సీరియస్ గా ఫోకస్ చేశారని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవారితోపాటు గ్రూపు రాజకీయాలకు పాల్పడే నేతలకు పవన్ క్లాస్ పీకుతున్నారు. ఇదే లాస్ట్ ఛాన్స్ అనే హెచ్చరికలు పంపుతున్నట్లు చెబుతున్నారు.

### రెండు జిల్లాల కమిటీలు రద్దు

గత కొద్ది రోజులుగా జనసేన పార్టీ క్షేత్రస్థాయి సమస్యపై పవన్ కళ్యాణ్ ఫోకస్ చేశారని టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వ బాధ్యతలతోపాటు పార్టీ సంస్థాగత నిర్మాణం దెబ్బతినకుండా ఉండేందుకు ఆయన గట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని అంటున్నారు. ఇందులో భాగంగానే రెండు ఉమ్మడి ఒంగోలు, ప్రకాశం జిల్లాల కమిటీలను పూర్తిగా రద్దు చేసినట్లు చెబుతున్నారు. ఆ రెండు జిల్లాల్లో పార్టీ నేతల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న అధినేత పవన్ చాలా కాలం నుంచి చక్కదిద్దుకోవాలని సుతిమెత్తగా చెబుతున్నా, వినిపించుకోకపోవడంతో పార్టీ పదవుల నుంచి తప్పించినట్లు చెబుతున్నారు.

ఆదివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. కేవలం జిల్లా కమిటీనే కాకుండా, ఆ జిల్లా పరిధిలో నగర, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలన్నింటినీ సమూలంగా రద్దు చేస్తూ అధినేత పవన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నేతల్లో క్రమశిక్షణా రాహిత్యం పెరిగిపోవడం, పార్టీ విధివిధానాలకు భిన్నంగా కొందరు నేతల వైఖరి ఉండటమే దీనికి ప్రధాన కారణమని పార్టీ కేంద్ర కార్యాలయం స్పష్టం చేసింది. నేతల ప్రవర్తన వల్ల క్షేత్రస్థాయిలో కష్టపడే జన సైనికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో పవన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.

### ప్రకాశం జిల్లా కమిటీపై ముందే యాక్షన్

ఇక నెల్లూరు కంటే ముందే గత నెలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీపై కూడా పవన్ కళ్యాణ్ ఇలాంటి కఠిన నిర్ణయమే తీసుకున్నారని గుర్తు చేస్తున్నారు. ఒంగోలు డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ అధ్యక్షుడిగా ఉన్న ప్రకాశం జిల్లా కమిటీలో అంతర్గత విభేదాలు, నేతల మధ్య సమన్వయ లోపం తీవ్రస్థాయికి చేరడంతో ఆ కమిటీని కూడా రద్దు చేశారని అంటున్నారు. కమిటీలో 28 మంది ఉంటే 56 గొడవలు పడుతున్నారంటూ పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

### కేంద్ర కార్యాలయం చేతుల్లోకి పగ్గాలు

కమిటీలు రద్దయిన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్త కార్యవర్గాలను నియమించేంత వరకు పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయమే నేరుగా చూసుకోనుందని చెబుతున్నారు. సమర్థులైన నేతలకు బాధ్యతలు అప్పగించే వరకు ఆయా జిల్లాల్లో పార్టీ వ్యవహారాలను నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. దీనివల్ల గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం ఉంటుందని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. కొంతకాలం నేతల తీరును పరిశీలించిన తర్వాత అందరినీ కలుపుకుని వెళ్లే నాయకులకు బాధ్యతలు అప్పగిస్తారని చెబుతున్నారు.

### పవన్ మార్క్ పాలిటిక్స్

సాధారణంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రాజకీయ పార్టీ అయినా అంతర్గత గొడవలను పెద్దగా పట్టించుకోదు. కానీ పవన్ కళ్యాణ్ భిన్నమైన శైలిని ప్రదర్శిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తనను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండటంతో పాటు, పార్టీలో క్రమశిక్షణే పరమావధి అని ఆయన సంకేతాలిస్తున్నారని చెబుతున్నారు. అధికార ఉందని ఇష్టానుసారం పనిచేస్తే సొంత పార్టీ వారినైనా క్షమించేది లేదని ఈ నిర్ణయాల ద్వారా పవన్ కళ్యాణ్ హెచ్చరిస్తున్నారని అంటున్నారు. ఈ 'రిపేర్లు' త్వరలోనే మరికొన్ని జిల్లాలకు కూడా విస్తరించే అవకాశం ఉందనే చర్చ జనసేనలో హాట్ పెంచేస్తోందని అంటున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిప్రమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మృతులు అప్పారావు, ప్రభాకర్‌రావు, కృష్ణ, రమణ, త్రినాథ్, అప్పలరాజు, కుమార్‌గా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. వీరిలో ఐదుగురు విశాఖ స్టీల్ ఉద్యోగులు కాగా.. ముగ్గురు ఒప్పంద కార్మికులని అధికారులు తెలిపారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలను స్టీల్ ప్లాంట్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.

### కేంద్రమంత్రి కుమారస్వామి తీవ్ర విచారం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదంపై కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులో మాట్లాడానని, అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారని.. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

### స్పందించిన హోంమంత్రి అనిత

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు. విజయనగరం పర్యటనలో ఉన్న మంత్రి.. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన విశాఖకు బయలుదేరారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి సంబంధించి వివరాలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఘటనపై ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు.

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.

గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు.

భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- మొదటి పేజి తరువాయి

హానికరం" అని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ జగన్ అరాచక పాలన రాకూడదంటే.. 'గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన 93 శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు.

పోలింగ్ బూత్ స్థాయిలో వెనకడుగు వేయకుండా నిలబడిన కార్యకర్తల శ్రమ, ధైర్యమే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమన్నారు. కార్యకర్తల త్యాగాలను మరిచిపోతే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాగించలేదని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గెలిపించుకోవడానికి నేతలంతా కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

పార్టీలో గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదని నేతలను, కార్యకర్తలను పయ్యావుల హెచ్చరించారు. చిన్నచిన్న అలకలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఏవైనా సమస్యలుంటే కొట్లాడైనా పరిష్కరించుకోవాలి తప్ప పార్టీకి దూరం కావొద్దని సూచించారు. "మనం ప్రభుత్వంలో ఉన్నామని నిద్రపోవద్దు.. రాయలసీమ రాజకీయాల్లో ఎప్పుడూ అప్రమత్తత అవసరం" అని పేర్కొంటూ.. టీడీపీ శ్రేణులు ఓటర్ లిస్ట్‌పై పూర్తి పట్టు సాధించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే, తమ కూటమి ప్రభుత్వం రాయలసీమను 'హార్టికల్చర్ హబ్' (ఉద్యానవన కేంద్రం) గా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు.

# పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

### రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

### గోదావరి జిల్లాలకు పెద్దపీట

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

### గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు

తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

- మొదటి పేజి తరువాయి

ఆ కారణంగా కేసీఆర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని ఆమె హెచ్చరించారు. సీఎం రేవంత్‌కు కేవలం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదని అరుణ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆమె పూర్తిగా కొట్టిపారేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు చట్టంలో పెట్టలేదని నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ పొలిమేర కూడా దాటనివ్వబోమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ తీవ్రంగా మండిపడ్డారు. "పొలిమేర దాటనీయకపోవడానికి తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లలేకనే చుట్టూ భారీ సెక్యూరిటీ పెట్టుకుని

తిరుగుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో రేవంత్‌నే తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను గమనిస్తున్నారని అరుణ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తోందని.. అదే సమయంలో బీజేపీకి ప్రజా మద్దతు క్రమంగా పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో తదుపరి తమ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.

# ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం 35కి పెరిగిన మృతులు..

- మొదటి పేజి తరువాయి

తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఒకటిగా చెబుతున్నారు. దీని ప్రభావానికి పలు భవనాలు కుప్పకూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. జనరల్ శాంటోస్‌లో పలు భవనాలు కుప్పకూలాయి. ఓ ముఖ్యమైన వంతెనకు బీటలు ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భూకంపం రాగానే.. ప్రభావిత తీర ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన అధికారులు.. తక్షణమే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. జనరల్ శాంటోస్‌కు నైరుతి దిశగా 8 మైళ్ల దూరంలో 6.2 మైళ్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో 10 అడుగుల ఎత్తున సునామీ అలలు విరుచుకుపడొచ్చని ఫిలిప్పీన్స్ వాసులను హెచ్చరించారు. మరోవైపు ఇండోనేషియా, మలేసియాలో 3 అడుగుల ఎత్తు వరకు సముద్రపు అలలు ఎగసిపడే అవకాశం ఉందని పసిఫిక్ సునామీ సెంటర్ పేర్కొంది. తైవాన్, జపాన్, పపువా న్యూ గినియా కూడా ప్రభావితం కావొచ్చని అంచనా వేశారు. ఫిలిప్పీన్స్ తీరంలో మూడు అడుగుల ఎత్తు వరకు సునామీ అలలు ఎగసిపడ్డాయి.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

- మొదటి పేజి తరువాయి

సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేసింది. ఇరు పక్షాలు తక్షణమే దాడులను ఆపి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. ఈ ఘర్షణలకు ఇప్పటికే 100 రోజులు దాటిపోయాయని, దీనివల్ల అమాయక ప్రజలు అపారమైన మానసిక, శారీరక క్షోభను అనుభవిస్తున్నారని భారత్ పేర్కొంది. ఈ యుద్ధ ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరింది. మరోవైపు ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీ, ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. భారతీయులు ఎవరూ ఇరాన్ ప్రాంతానికి ప్రయాణాలు చేయవద్దని సూచించాయి. ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయ పౌరులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాల ద్వారా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని అత్యవసర అడ్వైజరీ ఇచ్చాయి. ఇప్పటివరకు సుమారు 2,361 మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- మొదటి పేజి తరువాయి

సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడైన విజయ్, గతం ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వెనక్కి తగ్గి క్రమశిక్షణతో పనిచేశారు. ఇదే సమయంలో, కూటమిలోని జనసేన పార్టీ తరఫున లింగమనేని రమేష్ కూడా తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, టీడీపీ అభ్యర్థుల జాబితాలో మహిళలకు స్థానం కల్పించలేదని వైసీపీ విమర్శించింది. జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీలో కూటమికి ఉన్న భారీ సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థుల విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఈ సమస్యను నేనుపరిష్కరిస్తానంటూ కలెక్టర్ బాధితునికి భరోసా జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ స్వయంగా





గుంటూరు, పెన్ పవర్, జూన్, 08, ప్రతిపాడు నియోజకవర్గ పరిధిలోని యనమదల గ్రామానికి చెందిన శివనాగరాజు అనే వ్యక్తి గుంటూరు జిల్లా కలెక్టరేట్ లో జరుగుతున్న పిజిఆర్ ఎస్ కార్యక్రమానికి ఆటోలో నడవలేని స్థితిలో వీల్ చైర్ లో వచ్చారులి విషయం తెలుసుకున్న గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ స్వయంగా బాధితుని వద్దకు వచ్చి అతని సమస్యను అడిగి తెలుసుకున్నారు. పత్తిపాడు మండల సర్వేయర్ మన పొలం కు సంబంధించిన పొలం సర్వే కోసం ఎన్నోసార్లు తిరిగినా కానీ తనకి పని చేయడం బాధితుడు కలెక్టర్ తో వాపోయాడు. ఈ సమస్యను నేను పరిష్కరిస్తానంటూ కలెక్టర్ బాధితునికి భరోసా కల్పించడంతో, సాధారణంగా కలక్టర్ లు, వస్తూ ఉంటారు బదిలీపై వెళ్తూ ఉంటారు కానీ ప్రజల సమస్యలపై నిరంతరం శ్రమించే ఈ కలక్టర్ ని ప్రజలు మెచ్చుకుంటున్నారు.

## పశు సంపదతో గ్రామాల్లో సుస్థిర సంపద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, పెన్ పవర్, జూన్, 08, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి పశుసంపద కీలకమని, పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థిరమైన పాల ఉత్పత్తి ద్వారా రైతుల ఆదాయాన్ని సుస్థిరం చేసేందుకు పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ విధానంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి విలేజ్ హెర్డ్ ఫెర్టిలిటీ రిజిస్టర్ (వీహెచ్ఎఫ్ఆర్)ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల్లో సకాలంలో చూలు కట్టించకపోవడం వల్ల రైతులు గణనీయంగా నష్టపోతున్నారని.. అందువల్ల ప్రతి పాడి పశువును దాని పునరుత్పత్తి, ఉత్పత్తి జీవిత చక్రాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ సకాలంలో చూలు కట్టించడం, క్రమబద్ధమైన ఈతలు, అధిక పాల ఉత్పత్తి, మెరుగైన పశు ఉత్పాదకతను సాధించడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సకాలంలో ఈనే పశువుల వల్ల అధిక పాల దిగుబడి ఉంటుందని.. సకాలంలో చూలు కట్టించడం వల్ల అనుత్పాదక దినాలు తగ్గి రైతులకు అధిక ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. అదేవిధంగా లింగ నిర్ధారిత వీర్యం వినియోగం వల్ల ఎక్కువ ఆడ దూడలు పుట్టి పాల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ, వంధ్యత్వ నివారణ, పోషకాహార నిర్వహణ, దూడల సంరక్షణ వంటి శాస్త్రీయ పునరుత్పత్తి నిర్వహణ చర్యలు పశువుల ఉత్పాదకత పెంపులో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందని.. దీన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, ఉపసంచాలకులు డా. కె.చంద్రశేఖర రావు, డా. మోజెస్ వెస్లీ, డా. ఎస్.నాగభూషణరావు, ఏడీ డా. సునంద, పశు వైద్యులు డా. మనోజ్, డా. పంకజ్, డా. చంద్రశేఖర్ నాయక్ పాల్గొన్నారు...

## అర్జీల పరిష్కారంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ, పెన్ పవర్, జూన్, 08, అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తే పనితీరుకు గీటురాయని.. సేవల నాణ్యతే సుపరిపాలనకు సరైన ప్రమాణమన్న విషయాన్ని గుర్తించి అధికారులు ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. అంతకుముందు కలెక్టర్ లక్ష్మీశ శాఖల వారీగా అర్జీల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంతవరకు ఎన్ని అర్జీలు అందాయి? ఎన్ని పరిష్కరించారు? పరిష్కార నాణ్యత.. తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత ప్రజాస్నేహపూర్వకంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం జిల్లాస్థాయి అధికారులు స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి, సమస్య పరిష్కారంపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అర్జీలు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులను స్వీకరించే సమయంలోనూ, పరిష్కరించే ప్రక్రియలోనూ అధికారులు నిబద్ధత, సహానుభూతితో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సేవలు అందించడమే ప్రతి అధికారి ప్రధాన బాధ్యతగా భావించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

జిల్లాస్థాయి కార్యక్రమానికి 151 అర్జీలు:

ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 151 అర్జీలు రాగా.. వీటిలో పురపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 33, రెవెన్యూకు 29, పంచాయతీరాజ్‌కు 17, పోలీసు శాఖకు 14 అర్జీలు వచ్చాయి.

అదేవిధంగా ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్‌కు 9 అర్జీలు రాగా విద్య, ఆరోగ్యం, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు ఆరు చొప్పున అర్జీలు వచ్చాయి. విద్యుత్, డీఆర్‌డీఏ, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు నాలుగు చొప్పున , పౌర సరఫరాలు 3, ఏపీఎస్ ఆర్‌టీసీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, రహదారులు-భవనాల శాఖలకు రెండు చొప్పున అర్జీలు అందాయి. బీసీ సంక్షేమం, సహకార, డ్వామా, ఎండోమెంట్, గృహ నిర్మాణం, ఇరిగేషన్, ఎల్‌డీఎం, ఆర్ఐవో, నైపుణ్యాభివృద్ధి విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పై నాదెండ్ల మండల బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 8 : నాదెండ్ల : మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఆధ్వర్యంలో నాదెండ్ల మండలం బుక్కాపురం గ్రామంలో బూత్ లెవల్ ఏజెంట్ల కు , ఓటరు జాబితా సవరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడం, తప్పులు ఉన్న చోట సవరణలు చేయించడం, కొత్త ఓటర్లను చేర్చడం, అనర్హుల పేర్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కరరెడ్డి , మండల కన్వీనర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## గుంటూరు కలెక్టరేట్ పిజిఆర్ ఎస్ లో యువతి ఆత్మహత్యాయత్నం

### గ్రీవెన్స్ కు వచ్చి పురుగు మందు తాగిన నాని అనే యువతి



గుంటూరు, పెన్ పవర్, జూన్, 08, తండ్రి, బాబాయ్ తో పాటు.. ఇతర కుటుంబ సభ్యులు తన తల్లిని, తనను వేధిస్తున్నారని ఆరోపణ. తమ తండ్రికి రెండో పెళ్లి చేసి.. తన తల్లి దగ్గర నుంచి 15 సవర్ల బంగారం, రూ.5 లక్షలు నగదు తీసుకొని ఇంట్లో నుంచి బయటకు నెట్టారని ఆవేదన. పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో, కలెక్టరేట్‌లో పురుగుల మందు తాగిన యువతి యువతిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన నగరంపాలెం పోలీసులు.

## గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల విజ్ఞప్తికి పరిష్కారం మంత్రి పెమ్మసాని





గుంటూరు, పెన్ పవర్, జూన్, 08, నగరానికి అతి సమీపంగా ఉన్న అనంతవరప్పాడు గ్రామంలో సి ఆర్ డి ఏ నిధులతో నిర్మించబోవు రహదారికి గానూ గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎన్ హెచ్ - 16 సర్వీస్ రోడ్డు నుంచి అంతవరప్పాడు వరకు నిర్మించబోవు ఈ రహదారి నిర్మాణానికి గాను రూ 6.7 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ..ఈ రహదారి నిర్మాణం కోసం గ్రామ ప్రజలు చాలా కాలంగా అనేక విజ్ఞప్తులు చేస్తున్నారు. వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఈ పనులకు ఆమోదం లభించడం సంతోషకరం.సి ఆర్ డి ఏ పరిధిలో ఈ ప్రాంతం ఉండడం వల్ల అవసరమైన నిధులు సమకూరాయి. గ్రామ నాయకులు, ఎమ్మెల్యే కృషితో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకురాగలిగాం.సుమారు రూ.6.7 కోట్ల అంచనాతో 3.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి.ఈ పనులను ఆరు నెలల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించాం.మంచి నాణ్యతతో రోడ్డు నిర్మాణం జరిగేలా గ్రామ ప్రజలు కూడా పర్యవేక్షించి సహకరించాలి. కనీసం 5 నుంచి 7 సంవత్సరాల పాటు రహదారి మన్నికగా ఉండేలా పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.గ్రామ ప్రజలు రహదారితో పాటు మరికొన్ని సమస్యలను కూడా మా దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ కాలనీల్లో డ్రైనేజీ సదుపాయాల కొరత, గుంటూరు ఛానల్‌లోకి మురుగునీరు వెళ్లే సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై కూడా చర్యలు తీసుకుంటాం.గత రెండు సంవత్సరాలతో పోలిస్తే నేడు ప్రతి గ్రామంలో అభివృద్ధి స్పష్టంగా కనిపించాలి అనేదే మా లక్ష్యం.గుంటూరు ఛానల్ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ప్రతి గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించడం సాధ్యం కాకపోయినా, ప్రతి సంవత్సరం ఒక్కో సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ ముందుకు సాగుతాం. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నాం.ప్రజల సహకారంతో గ్రామాల సమగ్ర అభివృద్ధి దిశగా నిరంతరం పనిచేస్తాం.

## రైతు హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం



పెడన పెన్ పవర్ న్యూస్ ప్రతినిధి మే 8 పెడన మండలం పుల్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు భూ యాజమాన్య హక్కులకు ఆధారంగా నిలుస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాసుపుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## పేట లో రోడ్డు ప్రమాదం: నలుగురికి గాయాలు



చిలకలూరిపేటరూరల్,పెన్‌పవర్,జూన్ 8 : చిలకలూరిపేట: మండలంలోని కావూరు, కోమటినేనివారి పాలెం గ్రామాల మధ్య సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. నరసరావుపేట నుంచి రాజమండ్రి వైపు నలుగురు వ్యక్తులతో వెళ్తున్న ఒక కారు, అతివేగం కారణంగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది వాహనంతో ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు. కారు మితిమీరిన వేగంతో వెళ్లడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓడిపోయిన కూడా బురదజల్లే మాటలు రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు, పెన్ పవర్, జూన్, 08, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొన్ని లక్షల మందికి బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థులకు చేయూత ఇచ్చిన నాయకుడు భాష్యం రామకృష్ణ నామినేషన్ కార్యక్రమానికి హాజరై ఈరోజు శాసనసభలో స్పీకర్ అయిన అయ్యన్నపాత్రుడు ని కలిసి విజయ్ తరపున వారికి అభినందనలు తెలపడం జరిగింది, ఈసందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత రెండు విషయాలని హ్యాండిల్ చేసిన విధానం చాలా బాగుంది. పరిణతి చెందిన రాజకీయ్యం చూపించ్చారు. జగన్మోహన్ రెడ్డి కుటుంభం గురించి జగన్మోహన్ రెడ్డే వేసుకున్న సెల్ఫ్ గోల్ ని చక్కగా వాడుకొని వారి కుటుంభం రక్తపు కూడు చరిత్ర ఇన్నాళ్లు తెలియని వాళ్లకి కూడా తెలియచేసారు. ఇక్కడితో వదిలేయకుండా రిపీటెడ్ మోడ్ లో చెప్తానే ఉండాలి. డిస్సీ నియామకాలు – రెండు రాష్ట్రల్లో ప్రభుత్వాల్ని మార్చిన చాలా సెన్సిటివ్ విషయం. చిన్న పొరపాటు జరిగినా మనం ఉద్యోగాలు ఇచ్చిన 16500 కుటుంబాలు మనకి ఓటు వేస్తారో లేదో తెలియదు కానీ ఉద్యోగాలు రాని లక్షల కుటుంబాలు వ్యతిరేకం అవుతాయి. జగన్మోహన్ రెడ్డి అందుకే ఏడాది తరవాత ఈ విషయం మీద రచ్చ మొదలైట్టాడు. కొద్దిమందిని నమ్మిచిగలిగినా ఆమెర తనకి లాభం జరిగినట్టే. ఏదో వాగుతారులే అని వదిలేయకుండా ఈరోజు అధికారులతో కేస్ బై కేస్ అధికారులతో ఇచ్చిన వివరణ చాలా బాగుంది. ఇంక బురద చల్లటానికి లేకుండా వివరణ ఇచ్చారు. ఇక్కడితో వదిలేయకుండా ఆ ఆరోపణలు చేసిన 23 మంది అభ్యర్థులను విచారణ కి పిలవాలి. వాళ్ళు ఎలా అర్హులు అనుకుంటున్నారో, వాళ్ళ కేటగిరీ లో ఉద్యోగాలు వచ్చిన వాళ్ళు ఎలా అర్హులు కాదో, వాళ్ళ ఆరోపణలకి ఆధారాలు ఎంటో విచారణ చెయ్యాలి. రాజకీయ్య కారణాలతో చేస్తే శిక్ష పడాలి. వైసీపీ మాటలు



నమ్మి అవగాహనా రాహిత్యం తో చేసి ఉంటే వాళ్ళ చేతే మేము పొరపాటు పడ్డాం తప్పులు జరగలేదు అని చెప్పిచాలి. వైసీపీ లాంటి విషపు నాగు తో ఆడేటప్పుడు తోక తొక్కి వదిలేయకూడదు పడగ మీద చాచి కొట్టే తెగువ, నేర్పరితనం కూడా ఉండాలి. చానాళ్ళ తరవాత తెలుగుదేశం రాజకీయ్యం చెయ్యటం వైసీపీ జిత్తులమారి ఎత్తులను చిత్తు చెయ్యటంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాగా కష్టపడుతున్నాము జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

# గూడూరులో ఓటర్ల జాబితా సవరణపై మండల స్థాయి సమావేశం

గూడూరు పెన్ పవర్ న్యూస్ ప్రతినిధి మే 8 భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం గూడూరు మండలంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, నియోజకవర్గ పరిశీలకురాలు షేక్ ఆషా హాజరయ్యారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు తప్పులు, లోపాలను సరిదిద్దాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బూత్,



యూనిట్, క్లస్టర్ కన్వీనర్లు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణాంతకమైన, భయంకరమైన వైరస్ లను మించిన ప్రమాదకారి వైసీపీ : ప్రత్తిపాటి

## అభివృద్ధి, సంక్షేమంపై జగన్.. వైసీపీ విషప్రచారాన్ని కూటమినేతలు ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల దృష్టిలో పడకూడదన్నదే జగన్ ఏకైక అజెండా.

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 8 : చిలకలూరిపేట : ప్రపంచ వైద్యరంగానికే సవాల్ గా మారిన అనేక ప్రాణాంతక, భయంకరమైన వైరస్ లను మించిన రాజకీయ వైరస్ వైసీపీ అని, ప్రజల మధ్య విద్వేషాలు రేపి, తన రాజకీయ ఎత్తుగడలు అమలు చేయాలన్న దురాలోచనలో జగన్ ఉన్నాడని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. గొడ్డలిపార్టీ కుట్రలు.. కుతంత్రాలు.. దుష్ప్రచారాన్ని కూటమిశ్రేణులు ఎప్పటికప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆయన కూటమిశ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు, రాజమహేంద్రవరం, నరసాపురం జోన్ల కో ఆర్డినేటర్ హోదాలో ఆయన ఏలూరు పార్లమెంట్ పరిధిలోని కూటమినేతలు, కార్యకర్తలతో సోమవారం సమావేశమయ్యారు. కో ఆర్డినేటర్ హోదాలో తొలిసారి జిల్లాకు విచ్చేసిన ప్రత్తిపాటికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రత్తిపాటి పార్టీ కేడర్ ను ఉద్దేశించి ప్రసంగించారు.

మంచిని ప్రజలకు చేరువచేస్తే.. ప్రతి ఎన్నికలో విజయం మనదే

మూడుపార్టీల ఐక్యత, సమన్వయమే రాష్ట్రానికి, ప్రజలకు మేలు చేస్తుందని, తద్వారా కూటమినేతలకు, కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుందని ప్రత్తిపాటి సూచించారు. భిన్నమతాలు, భిన్నప్రాంతాలకు వేదికైన భారతదేశం మాదిరిగానే. విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ కూటమిపార్టీలన్నీ ప్రజాక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొనే పనిచేయాలని ప్రత్తిపాటి హితవుపలికారు. రాజకీయాల్లో మునుపెన్నడూ చూడని ఒక ప్రమాదకర గొడ్డలిపార్టీతో మనం పోరాడుతున్నామనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. కూటమిప్రభుత్వం చేస్తోన్న మంచిని, సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో మూడు పార్టీల శ్రేణులు పోటీపడాలని, అప్పుడే ప్రతి ఎన్నికలోనూ విజయం మననే వరిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

హింసను ప్రేరేపించి.. విధ్వంసం సృష్టించాలన్నదే జగన్ ఎత్తుగడ

ప్రధాని మోదీ సహకారంతో, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం తీవ్రంగా శ్రమిస్తున్నారని, వారి కష్టాన్ని ప్రజలు గుర్తించేలా చేస్తే, మనం విజయం సాధించినట్టేనని ప్రత్తిపాటి తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మాణం సహా జాతీయ రహదారులు, పోర్టులు, రైల్వేజోన్,



విమానాశ్రయాలు, పెట్టుబడులు, భారీ పరిశ్రమల స్థాపనతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒకపక్క కనివినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుంటే, మరోపక్క వైసీపీ అధినేత జగన్.. ఆ పార్టీ నాయకులు నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారంతో ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై బురదజల్లడాన్నే లక్ష్యంగా పెట్టుకున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏదో ఒక విధంగా రాష్ట్రంలో హింసను ప్రేరేపించి, కుల..మతాల విద్వేషాలు రేపి, విధ్వంసం సృష్టించడమే జగన్ ఎత్తుగడని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల దృష్టిలో పడకూడదన్న ఏకైక ఎజెండాతో జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.

'సర్' పై అవగాహన ఉంటేనే.. ఓట్ల దొంగలను గుర్తించగలం

'సర్' పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం విడుదలయ్యే తుదిజాబితాలో అర్హులందరికీ ఓట్లు ఉండేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధమైతేనే ఎన్నికల్లో దొంగఓట్లను అరికట్టగటమన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికలను ఎంత అప్రజాస్వామికంగా నిర్వహించిందో చూశామని, ఆ ఎన్నికల నుంచి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు ఎన్నో ఉన్నాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నేడు తిరుపతిలో జరిగే కూటమిప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయోత్సవ సభకు ఏలూరు పార్లమెంట్ పరిధినుంచి మూడుపార్టీల శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రత్తిపాటి సూచించారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ మానం శ్రీనివాసరావు

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 8 : చిలకలూరిపేట : ఈ నెల 16వ తేదీన ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి శరత్ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మానం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఉద్యోగ మేళా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు పెద్ద సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొనాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కెరీర్‌కు మంచి ప్రారంభం ఇవ్వాలని కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బయోడేటా వెంట తీసుకురావాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలతో హాజరైతే ఉద్యోగ అవకాశాలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మార్గదర్శకత్వంలో ప్రత్తిపాటి శరత్ ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ మానం శ్రీనివాసరావు పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాబ్ మేళాలో జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్,



కియా, ఐసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ, ఎంఆర్‌ఎఫ్ తదితర 40కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో 2,000కు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీకి నియామకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. చిలకలూరిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్న ప్రత్తిపాటి శరత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ఆయన, యువత ఉపాధి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు.మెగా జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7779858789, 7842747682, 9848793357, 7702921219 నంబర్లను సంప్రదించాలని డాక్టర్ మానం శ్రీనివాసరావు సూచించారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని రూ.25 లక్షలు మోసం చేశాడంటూ ఎస్పీకి ఫిర్యాదు

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 8 : ఎడ్లపాడు : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (పరిపాలన) జె వి సంతోష్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసాలకు సంబంధించిన మొత్తం 77 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన ఓ మహిళ తనకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.25 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఆమె డీఈడీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా కడప జిల్లా జమ్మలమడుగు మండలానికి చెందిన ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. రెవెన్యూ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2021లో ఆమె కుటుంబ సభ్యులను,



భర్తను నమ్మించి రూ.25 లక్షలు తీసుకున్నాడని తెలిపింది. తరువాత ఆ శాఖలో ఖాళీలు లేవని చెప్పి, రైల్వే శాఖలో సీనియర్ సెక్షన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ కాలయాపన చేశాడని పేర్కొంది. అనుమానం రావడంతో విచారించగా సదరు వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యోగం పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఎస్పీని కోరింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలకు ఫిర్యాదులు రాసిపెట్టడంలో పోలీసు సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వీకరించి సంబంధిత విభాగాలకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఏఎస్ఐ రమేష్ నడుపుతున్న కారు ఢీకొని యువకుడు మృతి



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 8 : చిలకలూరిపేట: పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని పాత పశువుల సంత ప్రాంతంలో నివాసముంటున్న వీసా సురేష్ కేటరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎన్నార్టీ సెంటర్ సామ్రాట్ హోటల్ వైపు నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళుతున్నాడు. అదే సమయంలో సొంత కారు నడుపుకుంటూ వెళుతున్న చిలకలూరిపేట రూరల్ ఏఎస్ఐ రమేష్ సురేష్ ను ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సురేష్ను గుంటూరులోని జీజీహెచ్ లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు.

# మారిన సిలబస్‌కు అనుగుణంగా బోధనలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి




పెడన,పెన్, పవర్ న్యూస్ ప్రతినిధి,మే 8మారిన సిలబస్‌కు అనుగుణంగా బోధనలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి ఈ విద్యా సంవత్సరంలో 1 నుంచి 8వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు మారనున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు నూతన సిలబస్‌కు అనుగుణంగా బోధనా నైపుణ్యాలు సాధించాలని సమగ్ర శిక్ష కృష్ణా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్. శ్యామ్ సుందర్ సూచించారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా 1, 2వ తరగతుల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల అవగాహనను పెంపొందించే కృత్యాధార, ఆటపాటల ఆధారిత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. పరీక్షల విధానం, ప్రశ్నాపత్రాల రూపకల్పనలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు వై వి హరనాథ్, పి సుబ్రహ్మణ్యం, రిసోర్స్ పర్సన్లు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

# 96 ఏళ్ల వృద్ధుడి చిరకాల కోరిక నెరవేర్చిన సీఎం చంద్రబాబు

పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: పెన్ పవర్,జూన్ 8 పెనుగొండ మండలం కామధేనువు లంకకు చెందిన 96 ఏళ్ల వృద్ధుడు సానబోయిన సత్యనారాయణ చిరకాలంగా ఎదురుచూసిన క్షణం సిద్ధాంతం సభలో ఆవిష్కృతమైంది. తన అభిమాన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రత్యక్షంగా కలుసుకున్న సత్యనారాయణ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సత్యనారాయణతో ఆప్యాయంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, "నీకు ఏం కావాలి?" అని అడిగి ఆయన కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. తన కుమారుడి గురించి సత్యనారాయణ వివరించగా, ముఖ్యమంత్రి మరింత ఆత్మీయంగా స్పందిస్తూ, "ఇంకా మీకు ఏం కావాలి? నువ్వు ఇప్పటికీ ఆ పాకలోనే ఉంటావా? అవసరమైతే నేను



ఇల్లు కట్టిస్తాను" అని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాటలు విన్న వెంటనే సత్యనారాయణ కళ్లలో ఆనంద భాష్పాలు వెల్లివిరిశాయి. ఎన్నో సంవత్సరాలుగా అభిమానించిన నాయకుడిని కలవడమే కాకుండా, ఆయన నుంచి ఆప్యాయతతో కూడిన భరోసా లభించడంతో వృద్ధుడు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటన సభకు హాజరైన వారిని కదిలించగా, ప్రజల పట్ల ముఖ్యమంత్రి చూపిన మానవత్వం, ఆప్యాయత అందరి ప్రశంసలు అందుకుంది. 96 ఏళ్ల వృద్ధుడి చిరకాల స్వప్నం నెరవేరిన ఈ రోజు ఆయన జీవితంలో మరపురాని రోజుగా నిలిచిపోయింది.

# సురక్షిత మాతృత్వానికి భరోసా జగత్ ప్రకాష్ నడ్డా
## కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి



విజయవాడ, పెన్ పవర్, జూన్, 08, పీఎమ్ఎస్ఎమ్ఏ దశాబ్ద కాలపు ప్రగతి సురక్షితమైన గర్భధారణ, మహిళల పట్ల ఆ దేశానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. భారతదేశం లాంటి సుమారు 2.9 కోట్ల వార్షిక గర్భధారణలు జరిగే దేశంలో, ఈ స్థాయిలో సురక్షిత మాతృత్వాన్ని అందించాలంటే పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు, స్థిరమైన రాజకీయ సంకల్పం, సకాలంలో స్పందన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందరికీ సమానంగా అందడం ఎంతో అవసరం. గత దశాబ్ద కాలంలో భారతదేశంలో మాతృ మరణాలు గణనీయంగా తగ్గడం దేశ ప్రజారోగ్య రంగంలో సాధించిన గొప్ప విజయాలలో ఒకటిగా నిలిచింది. మాతృ ఆరోగ్యంపై నిరంతర పెట్టుబడులు, సేవా వితరణ వ్యవస్థలను బలోపేతం చేయడం, సమాజ భాగస్వామ్యం, గర్భధారణ ప్రయాణంలో ప్రతి మహిళకు నాణ్యమైన వైద్యం అందేలా చూసుకోవాలనే నిరంతర సంకల్పం వల్లే ఈ పురోగతి సాధ్యమైంది. ఈ గొప్ప మార్పునకు కేంద్ర బిందువు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దేశవ్యాప్తంగా సురక్షితమైన మాతృత్వాన్ని పెంపొందించడంలో ఈ పథకం ఇప్పుడు పదేళ్ల మైలురాయిని చేరుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనల నుంచి పుట్టిన ఈ పథకాన్ని 2016 జూన్ 9న ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలందరికీ గర్భధారణ రెండో, మూడో త్రైమాసికాల్లో, ప్రతి నెల 9వ తేదీన ఉచితంగా, సమగ్ర, నాణ్యమైన ప్రసవ పూర్వ ఆరోగ్య పరీక్షలను అందించే దేశవ్యాప్త ఉద్యమంగా పీఎమ్ఎస్ఎమ్ఏ రూపాంతరం చెందింది. ప్రతీ నెల '9వ తేదీ' ని ఎంచుకోవడం వెనుక ఓ ఆలోచన ఉంది. గర్భధారణ 9 నెలల అమూల్యమైన ప్రయాణం; ప్రతి నెలా ఒక కొత్త ఆశను, నిరీక్షణను, బాధ్యతను మోసుకొస్తుంది. ప్రతి నెల 9వ తేదీని మాతృత్వ ఆరోగ్యానికి అంకితం చేయడం ద్వారా, గర్భం దాల్చినప్పటి నుంచి ఆరోగ్యకరమైన బిడ్డ సురక్షితంగా జన్మించే వరకు తొమ్మిది నెలల పాటు నిరంతర సంరక్షణ, పర్యవేక్షణ, మద్దతు అవసరమనే విషయాన్ని పీఎమ్ఎస్ఎమ్ఏ గుర్తుచేస్తుంది. ఏ గర్భధారణ కూడా పూర్తిగా ప్రమాదం లేనిది కాదనే నిజం.. మాతృ ఆరోగ్య సంరక్షణలో అత్యంత కీలకమైన అంశం. ఈ రోజు సాధారణంగా, ఆరోగ్యంగా కనిపించే గర్భం, రేపు అకస్మాత్తుగా తీవ్రమైన సంక్లిష్టతలకు దారితీయవచ్చు. ఏ గర్భధారణ అయినా ముందస్తు హెచ్చరికలు ఏవీ లేకుండానే అకస్మాత్తుగా అధిక ముప్పుగా మారే అవకాశం ఉందని ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎమ్ఎస్ఎమ్ఏ) గుర్తించింది. అందుకే, ప్రమాదాలను ముందే కనుగొని, వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో పెద్ద ఆసుపత్రులకు పంపడం మరియు చికిత్సను అందించడం కోసం ఈ పథకం ఒక సరళమైన కానీ విప్లవాత్మకమైన విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇలా అధిక ముప్పు ఉన్న గర్భధారణలను ముందే గుర్తించడం వల్ల.. ఒక మాతృ మరణాన్ని, పురిటిపాప మరణాన్ని, నవజాత శిశువు ఆరోగ్య సమస్యలను లేదా జీవితకాల వైకల్యాన్ని నివారించే అవకాశం లభిస్తుంది. సమస్యలు తీవ్రమైన తర్వాత చికిత్స చేయడం కంటే, సమస్యలను ముందే రాకుండా నివారించడంపై దృష్టి పెట్టడం ద్వారా పీఎమ్ఎస్ఎమ్ఏ భారతదేశ మాతృ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. తద్వారా దేశంలోని కోట్ల మంది మహిళలకు గర్భధారణ ప్రయాణాన్ని సురక్షితంగా మార్చింది. పీఎమ్ఎస్ఎమ్ఏ ప్రధాన బలం ఏమిటంటే.. ఇది దేశవ్యాప్తంగా ఒక నిర్దిష్టమైన రోజున, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రసవ పూర్వ సంరక్షణ సేవలను అందించే ఒక నమ్మకమైన వేదికను ఏర్పాటు చేసింది. దీనివల్ల మాతృ ఆరోగ్య సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిరంతరాయంగా సేవలు అందే వీలు కలిగింది. ఈ కార్యక్రమం కింద గర్భిణీ స్త్రీలను పరీక్షించి.. తీవ్రమైన రక్తహీనత, రక్తపోటు, గర్భధారణ సమయంలో వచ్చే మధుమేహం, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలను గుర్తిస్తారు. సకాలంలో గుర్తించకపోతే తల్లి, బిడ్డ ప్రాణాలకే ముప్పు తెచ్చే అవకాశం ఉన్న దాదాపు 25 రకాల అధిక ముప్పు పరిస్థితులను ఈ పథకం ద్వారా ముందే స్క్రీనింగ్ చేసి గుర్తిస్తారు. అధిక ముప్పు ఉన్న గర్భాలకు సాధారణ పరీక్షల కంటే అదనపు పర్యవేక్షణ అవసరమని స్పష్టమవడంతో.. భారత ప్రభుత్వం 2022లో 'ఎక్స్‌టెండెడ్ పీఎమ్ఎస్ఎమ్ఏ వ్యూహాన్ని ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసింది. దీని కింద, అధిక ముప్పు ఉన్న గర్భిణీ స్త్రీలకు సురక్షితమైన ప్రసవం జరిగేలా చూసేందుకు సాధారణ పరీక్షలతో పాటు అదనపు తదుపరి ఆరోగ్య సందర్శనలు ఉంటాయి. ఈ చొరవ ద్వారా గర్భిణుల వ్యక్తిగత స్థాయి పర్యవేక్షణ విధానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే ప్రసవం జరిగిన తర్వాత 45వ రోజు వరకు నిరంతర పర్యవేక్షణ యంత్రాంగాన్ని పటిష్టం చేశారు. దీనివల్ల క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలకు గర్భధారణ సమయంలోనూ, ప్రసవానంతర కాలంలోనూ నిరంతరాయంగా సంరక్షణ అందుతుంది. ఇలా అధిక ముప్పు ఉన్న గర్భిణులను అదనపు తనిఖీల కోసం ఆసుపత్రులకు తీసుకువచ్చే ఆశా కార్యకర్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, సకాలంలో వైద్య సహాయం అందించే విధానాన్ని, నిరంతర సంరక్షణను ప్రభుత్వం మరింత బలోపేతం చేసింది.

# గొరిగిపూడి లో రైతులకు అవగాహన సదస్సు.-ఏవో బ్రహ్మ రెడ్డి.



భట్టిప్రోలు పెన్ పవర్, జూన్, 08, భట్టిప్రోలు మండలం గొరిగిపూడి గ్రామంలో సోమవారం పంట సాగుదారుల హక్కు పత్రాల పై అవగాహన సదస్సు మరియు ఖేత్ బచావో అభియాన్(పొలం సంరక్షణ ప్రచారం) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురిగి విఆర్ఓ సిహెచ్ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కౌలు రైతు చట్టం 2019 ప్రకారం కౌలు రైతులు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందటానికి ఈ కార్డు తీసుకున్న ప్రతి కౌలు రైతు కి 11 నెలల వరకు పండించే పంట పై హక్కు కలిగి వుంటాడని తెలిపారు. ఈ సి సి ఆర్ సి కార్డులు అందజేయుటకు కౌలు రైతులు ను గుర్తించి ప్రతి కౌలు రైతు కి సి సి ఆర్ సి కార్డ్ అందజేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి భట్టిప్రోలు బి.బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ ఈ కౌలు రైతు కార్డ్ పొందటం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వచ్చే అవకాశం ఉంటుందని అందులో అన్నదాత సుఖీభవ,సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా,పంట నష్ట పరిహారం, పండించిన పంట అమ్ముకోవడానికి , పంట రుణాలు పొందటానికి ఈ కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు. కావున గ్రామాలలో ప్రతి కౌలు రైతు ఈ సి సి ఆర్ సి కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్డు కోసం కౌలు రైతులు మీ సచివాలయం లోని గ్రామ రెవెన్యూ అధికారి నీ సంప్రదించాలని కోరారు. అదేవిదంగా ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో రైతులకు ప్రత్యక్షంగా ఈ క్రింది కీలక అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎరువుల సమర్థవంతమైన మరియు సమతుల్య వినియోగం మరియు అధిక ఎరువుల వాడకం తగ్గింపు. నానో ఎరువులు మరియు జీవ ఎరువుల ప్రోత్సాహం. శాస్త్రీయ పోషక యాజమాన్యం కోసం మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష. మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం. మట్టి ఆరోగ్యం ఆధారంగా అనువైన మరియు లాభదాయక పంటల గుర్తింపు. పప్పుధాన్యాల మిషన్,నూనెగింజల మిషన్ మరియు పత్తి మిషన్‌పై అవగాహన. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం. రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలపై అవగాహన. పి ఎం-కిసాన్ పథకం మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమం. యూరియా ఆన్‌లైన్ పంపిణీ మరియు యూరియా,డి ఏ పి వ్యవసాయేతర అవసరాలకు మళ్లింపును నిరోధించడానికి ఎరువుల విక్రయాల పర్యవేక్షణ. సూక్ష్మపోషకాల వినియోగం మరియు సమగ్ర పోషక యాజమాన్యం ప్రోత్సాహం. సమతుల్య ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులు మరియు సేంద్రియ/జీవ ఉత్పత్తుల వినియోగంలో రైతులకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించడం. జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు,గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్ పుల్లయ్య,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాలకు కావలికి ఘట్స్ ఉన్న మగాడు దొరికాడు ప్రతాప్ రెడ్డి




నెల్లూరు పెన్ పవర్, జూన్, 08, కావలి టిడిపి పార్టీకి గత రెండు దశాబ్దాలకు గాను ఒక గట్స్ ఉన్న మగాడు దొరికాడు ప్రతాపరెడ్డి, ఆయన మగతనాన్ని చూచి కూడా ఇంకా ఎందుకు రెచ్చిపోతున్నావ్ అంటూ కావలి టిడిపి నాయకులు పలువురు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో పలువురు టిడిపి నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, దావులూరి దేవకుమార్, పసుపులేటి బాబూరావు, సయ్యద్ రెహమాన్, జంపాని ప్రసాద్, చవల రామకృష్ణ తదితరులు మాట్లాడారు. నిన్నటి దినమున ఎమ్మెల్యే అమృత పథకం.2 స్కీం ప్రారంభిస్తూ గతంలో అమృత.1 స్కీం లో చోటు చేసుకున్న అవినీతిపై మాట్లాడితే ఎందుకు అంత భయపడుతున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మగతనాన్ని పదే పదే ప్రతాప్ కుమార్ రెడ్డి ఎత్తడం చూస్తుంటే ఆయనకు మతిభ్రమించిందని అన్నారు. నాడు - నేడు కావలి అభివృద్ధిని చూస్తే, అభివృద్ధి ఎంతగా వృద్ధి చెందిందో ప్రజలే చెబుతారన్నారు. రెండు సంవత్సరాలుగా కావలి ఎమ్మెల్యే పూర్తి చేసిన పనులు గమనిస్తే 1952 నుంచి ఇంతవరకు ఏ ఒక్క ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని చేసి చూపాడు అని, ఏ ఒక్క ఎమ్మెల్యే గెలుచుకొనని 30 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించాడని దానినిబట్టే కృష్ణారెడ్డి మగతనం ఏంటో నీకు తెలిసి కూడా ఎందుకు పదేపదే మాట్లాడుతున్నావు అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి గెలిచిన ఆరు నెలల్లో కావలి కనకపట్నం గా తీర్చి దిద్దబడిందన్నారు. అమృత పథకం స్కీం ద్వారా కేవలం 250 ట్యాప్ కనెక్షన్లు వేసి 14 కోట్లు అవినీతి జరిగి ఉంటే, ఒప్పుకొని తిరిగి ఆ డబ్బులు ఇచ్చి పేదలకు మంచి మనసు చేసుకొని ట్యాప్ కనెక్షన్లు వేయించమంటే, విజిలెన్స్ ఎంక్వరీ పెట్టమంటావు ఏంటి ప్రతాప్ రెడ్డి నీ మనస్తత్వం అని విమర్శలు చేశారు. మనీ స్కాం గురించి సుభానితో నీకు ఉన్న సంబంధాన్ని బట్టి ఆయనకు స్థావరం చూపించి, ఆ ఇంటి వద్దకు నీ ప్రభుత్వంలో రోడ్డు కూడా వేశావు కదా ప్రతాప్ రెడ్డి. ఆ స్కాం ను కృష్ణారెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత ప్రజలకు నష్టం జరుగుతుందని నిలిపివేయించిన ఘనత ఎమ్మెల్యే కి దక్కింది అన్నారు. నివు కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కాళ్ళు కడగటం కాదు, నివు చేసిన అవినీతి బాగోతాలన్నీ బయటకు వస్తే, వాటిని నివు ఒప్పుకుని ప్రజలకు న్యాయం చేస్తావు, చేయిస్తాము, అప్పుడు నీకు ముసునూరు మర్రిచెట్టు వద్ద కాళ్ళు కడుగుతాము అన్నారు. మా ఎమ్మెల్యే కి రేపు టికెట్ రాదు అంటావు, లోకేష్ గురించి మాట్లాడుతావు నీకు మతిపోయి మాట్లాడుతున్నావు. చంద్రబాబు నాయుడు మా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి లాంటి వారు కావలి టిడిపి కి దొరకడం అదృష్టం అన్నారు, నీ లాంటి వారికి మొగుడుగా దొరకడం మరీ అదృష్టం అన్నారు. నివు రాజకీయాలకు, అవినీతికి, దోచుకోవడం రుచి మరిగి ఎలా పడితే అలా మాట్లాడుతున్నావు, నిన్ను ప్రజలు చిదరించుకున్నప్పటికీ నీకు బుద్ధి రావడం లేదు అన్నారు. 2019-24 లో నీ అధికారంలో జగనన్న లే అవుట్లు పై జరిగిన అవినీతి ఎంతటిదో అందరికీ తెలుసని, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన అవినీతి ఎంతటిదో అందరికీ తెలుసు అన్నారు ప్రస్తుతం విజిలెన్స్ దాడుల వల్ల కొనుగోలుదారులు పేదలు నష్టపోతున్నారని అన్నారు. ఆనాడు నీ రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల అవినీతికి పాల్పడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. గత 15 సంవత్సరాలు నీ పాలనలో కావలికి ఏమి చేశావు గుర్తు చేసుకోవాలని ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన మా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఏమి అభివృద్ధి చేశాడో చూసి తెలుసుకో, అలాగే ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు.

# గ్రామ రెవెన్యూ అధికారుల విధులు బహిష్కరణ



భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్, 08) గ్రామ రెవెన్యూ అధికారు(వీఆర్వో)ల పై అసాధారణ పని భారం,విధులకు సంబంధం లేని పనుల అప్పగింత వలన మానసిక మరియు శారీరక ఒత్తిడికి లోనవ్వుతున్నామని మండల పరిధిలో ని రెవెన్యూ అధికారులు సోమవారం విధులు పరిష్కరించారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ జి. నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ రెవెన్యూ అధికారులు తమ ప్రాథమిక రెవెన్యూ విధులతో పాటు అనేక అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తూ తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నామ న్నారు. ముఖ్యంగా ఎస్ ఐ ఆర్,సెన్సెస్,రీ సర్వే,కోర్టు కేసులు, కోర్టు కేసులు,ఆర్టిఐ వ్యవహారాలు,ఇతర శాఖలకు సంబంధించిన అనేక విధులను కూడా నిర్వర్తిస్తున్నామ న్నారు. ఇవి కాకుండా ఇతర శాఖలు నిర్వహించవలసిన అనేక పనులు కూడా వీఆర్వోలకు అప్పగించబడుతున్నాయి. ఒక పని పూర్తికాకముందే మరో పని అప్పగించడం, అసాధ్యమైన గడువులు మరియు లక్ష్యాలు విధించడం, నిరంతర సమీక్షలు నిర్వహించడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక మరియు శారీరక ఒత్తిడికి లోనవుతున్నామని తెలిపారు. ఈ పరిస్థితుల కారణంగా వీఆర్వోలు తమ కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేకపోతున్నామన్నారు. అనేక మంది ఉద్యోగులు అధిక రక్తపోటు, మధుమేహం,గుండె సంబంధిత వ్యాధులు, మానసిక ఆందోళన మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. కొందరు ఉద్యోగులు ఈ విపరీతమైన ఒత్తిడిని తట్టుకోలేక అకాల మరణాలకు గురవడం అత్యంత బాధాకరమని, వెట్టి చాకిరీ వ్యవస్థను నిర్మూలించాల్సిన రెవెన్యూ వ్యవస్థలోనే గ్రామ రెవెన్యూ అధికారులు అత్యధిక పని భారాన్ని మోస్తూ, తమ ఆరోగ్యం, కుటుంబ జీవితం మరియు వ్యక్తిగత ఆనందాన్ని కోల్పోతున్నామని ఎవరు తెలిపారు. నిరసన కార్యక్రమంలో పెనుమూడి కాళీ కృష్ణ,వి.చిట్టిబాబు,పి. శివరామకృష్ణ,సిహెచ్ రవిబాబు,యన్ లక్ష్మి, ఏ కె. బేగ్,యం జక్రయ,కె సురేష్, సిహెచ్ పుల్లయ్య, అంబటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ అయిన భాష్యం రామకృష్ణకు అభినందనలు తెలిపిన కంచర్ల శ్రీనివాసరావు



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 8 : చిలకలూరిపేట : రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయిన ప్రముఖ విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల వ్యవస్థాపకులు భాష్యం రామకృష్ణను ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి ఫౌండేషన్‌తో కూడా భాష్యం రామకృష్ణకు మంచి అనుబంధం ఉందని తెలిపారు.ల సాధారణ స్థాయి నుంచి విద్యా రంగంలో అడుగుపెట్టి, భాష్యం విద్యాసంస్థలను స్థాపించి అంచెలంచెలుగా ఎదుగుతూ వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన భాష్యం రామకృష్ణ ఈరోజు రాజ్యసభ సభ్యునిగా నామినేట్ కావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. అలాగే 1983 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడిగా భాష్యం రామకృష్ణ గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యునిగా నామినేట్ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన భాష్యం రామకృష్ణ రాజ్యసభలో కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేయండి- పి,వెంకటేశ్వరరావు

భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్08) విద్యుత్తు ఉద్యోగులకు ప్రతి నాలుగు సంవత్సరములకు ఒకసారి వేతన సవరణ జరుగుతోందని మార్చి 2026 కు జరగవలసిన వేతన సవరణ జరగలేదని విశ్రాంత విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరిష వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరానికి రావలసిన 2 డి ఏ బకాయిలు,2026 సంవత్సరానికి రావలసిన 1 డి ఏ బకాయి విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తంచేస్తూ అవి వెంటనే అమలు చేస్తే పిల్లల చదువులకు ఉపయోగపడతాయన్నారు. ఇంటి లోన్లు తీసుకున్న వారికి ఈఎంఐ లు తగ్గించుకోవచ్చని, కొత్త లోన్లు తీసుకునే వారికి ఎక్కువ లోను వస్తుందని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని వెంటనే ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ మరియు ఎనర్జీ సెక్రెటరీ లు స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి మరియు పవర్ మినిస్టర్ దృష్టికి వెంటనే తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం చేయగలరని వెంకటేశ్వర కోరారు. పెన్షనర్స్ ను వారి ఆర్థిక ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకుని వెంటనే పి ఆర్ సి జరిపించి,3 డి ఏ బకాయిలు విడుదల చేయగలరని కోరుకుంటున్నా మన్నామని పరిశ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# మన డబ్బులు...మన లెక్కలు..
## యాప్ పై అవగాహన : పల్లికోనలో ర్యాలీ







భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్ 08 ) మండల పరిదిలోని పల్లెకోన గ్రామంలోసోమవారం డ్వాక్రా గ్రూప్ లకు సంబందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మన డబ్బులు-- మన లెక్కలు అనే యాప్ పై అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యాప్ యొక్క ఉద్దేశ్యం గురించి సి సి కె.రజని కుమారి మాట్లాడుతూ ప్రతీ గ్రూప్ లోని ప్రతీ సభ్యురాలి యొక్క ఆర్థికలావాదేవీలు ఇంటి దగ్గర ఉండే మొబైల్ లో ప్రతీ వివరం తెలుసుకోవచ్చు అని తెలియచేయడం జరిగింది. దీనివల్ల పారదర్శకత ఉంటుందని చెప్పడం జరిగింది. సక్రమంగా తీసుకున్న రుణాలు తిరిగి చెల్లెస్తే మరలా తిరిగి రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు రాయన ప్రసాద్,రావూరి ప్రసాద్,ఏం పి టి సి సభ్యులు దున్నా తిరుపతిబాబు,జి డి సి సి సెక్రటరీ వేజెండ్ల సోమశేఖర్,వివో ఏలు జ్యోతి,రుచిత అన్నీ సంఘాల సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.

# యోగాను జీవనశైలిగా మార్చుకుంటే ఆరోగ్యమే మహాభాగ్యం : నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్





నెల్లూరు రూరల్ (విడవలూరు) పెన్ పవర్,జూన్ 8 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామతీర్థం గ్రామం లో బీచ్ నందు జరిగిన 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం డెమో సందర్భంగా యోగాను వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం జీవన శైలిలో భాగంగా చేసుకోవాలని నెల్లూరు జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు నోడల్ ఆఫీసర్ పీవో ఐ టీ డీ ఏ పిలుపునిచ్చారు. యోగ సాధన ద్వారా ఆరోగ్యము మెరుగుపడటమే కాకుండా మానసిక చురుకుదనం, నాణ్యమైన నిద్ర, ఉత్పాదకత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. యోగాంధ్ర---2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు రామతీర్థం బీచ్ నందు యోగా కార్యక్రమాము ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర వ్యాయామాలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక అప్రమత్తత, శ్వాసక్రియ నియంత్రణ, రక్తప్రసరణ మెరుగుపడతాయని వివరించారు. యోగా వల్ల నాణ్యమైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, శరీరంలోని అవయవాల పనితీరు మెరుగుపడతాయని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా శాశ్వత ఆరోగ్య జీవనశైలిగా అలవర్చుకోవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏర్పాటు అందించిన మరియు పర్యవేక్షించిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్పాన్సర్షిప్ అందించిన విపిఆర్ ఫౌండేషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు విడవలూరు మండలంలోని జరిగిన యోగా కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది సచివాలయం సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మండలంలోని పొదుపు మహిళ సిబ్బంది మండలం లోని నాయుకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లో రైలు ఢీకొని యువకుడు దుర్మరణం



నాయుడుపేట, పెన్ పవర్, జూన్ 08 రైలు ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం సాయంత్రం నాయుడుపేట మండల పరిధిలోని పండ్లూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు పండ్లూరు గ్రామ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా నెల్లూరు వైపు నుంచి చెన్నై వైపు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ మెమో రైలు ఢీకొనింది. అయితే రైలు లోకో పైలేట్ మృతదేహం రైలు పట్టాలపక్కన పడి ఉంటుందని రైలును నాయుడుపేట రైల్వేస్టేషన్ వరకు తీసుకువచ్చారు. అయితే మృతదేహం రైలు ఇంజన్ ముందు ఇరుక్కు ఉండటాన్ని గుర్తించికి కిందకు దించారు. ఈ విషయమై సమాచారం అందుకున్న సూళ్లూరుపేట రైల్వే పోలీసులు సంఘటన స్థలం చేరుకుని పరిశీలించారు. మృతుడు మండల పరిధిలోని చిలమత్తూరు గ్రామానికి చెందిన రాయపు మమాకర్‌గా(25)గా గుర్తించారు. మమాకర్ అపాచీ పరిశ్రమలో పనిచేస్తూ సెలవు మీద ఇంటి వద్ద ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పండ్లూరు గ్రామ సమీపంలో మమాకర్ రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ప్రమాదం జరిగినట్లుగా గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు...

# ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

## మల్లెపూల కోసం కారు సడన్ బ్రేక్.. ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 8. బుచ్చిరెడ్డిపాలెం మండలం అమ్మవారి తోపు సమీపంలోని ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు, రంగసముద్రం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి నెల్లూరు నుంచి బుచ్చిరెడ్డిపాలెం వైపు బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ముందుగా వెళు న్న కారు రహదారి పక్కన మల్లెపూలు కొనుగోలు చేయడానికి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో, వెనుక వస్తున్న బైక్ కారు వెనుక భాగాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ప్రమాదం మరింత తీవ్రంగా మారింది. ఈ ఘటనలో బైక్ రైడర్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తిని ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న బుచ్చిరెడ్డిపాలెం ఎస్ఐ సంతోష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. అయితే, ముంబై జాతీయ రహదారి వెంట రోడ్డు మార్జిన్ లేకుండానే కొందరు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహించడం, వాహనదారులు రోడ్డుపైనే ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పూలు, పండ్లు కొనుగోలు చేసే క్రమంలో వాహనాలు ఆకస్మికంగా ఆపివేయడం ప్రమాదాలకు దారితీస్తోందని చెబుతున్నారు. అలాగే ఈ హైవేపై అనేక ప్రాంతాల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో దృశ్యమానత తగ్గి ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనంగా, ఈ ప్రాంతంలో ఉన్న సీ-డబుల్ (సి- డూప్లే ) రోడ్డు నిర్మాణం కారణంగా వాహనాలు వేగంగా ప్రయాణించడం, యూ-టర్న్‌లు మరియు క్రాసింగ్‌ల వద్ద జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కూడా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ పార్కింగ్‌ను అరికట్టడంతో పాటు హైవే వెంట తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతుల భూములకు చట్టబద్ధ రక్షణే ప్రభుత్వ లక్ష్యం : నారా చంద్రబాబు నాయుడు

## సిద్ధాంతంలో ఘనంగా “మీ భూమి -- మీ హక్కు” కార్యక్రమం





పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ,పెన్ పవర్,జూన్ 8 పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “మీ భూమి -- మీ హక్కు” కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసి, రైతుల భూములకు చట్టబద్ధ రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో రైతులతో ముఖాముఖిగా మాట్లాడిన ముఖ్యమంత్రి, రైతుల భూములపై ఎలాంటి అనిశ్చితి లేకుండా శాశ్వత హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ వ్యవహారాల్లో అనేక గందరగోళాలు సృష్టించబడ్డాయని, రైతుల మధ్య వివాదాలు పెరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. “ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం రైతుల్లో భయాందోళనలు సృష్టించింది. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూ రికార్డులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేసింది. ల్యాండ్ సర్వే పేరుతో గ్రామాల్లో రైతుల మధ్య చిచ్చు పెట్టి అనేక రెవెన్యూ సమస్యలకు కారణమైంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, చట్టబద్ధమైన భూ హక్కులను రైతులకు అందజేస్తోంది” అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తూ, రైతుల ఆస్తి హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. రైతుల భూములపై ఎవరూ అనవసరంగా జోక్యం చేసుకోలేని విధంగా పారదర్శక వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, ఈ జిల్లా రైతులు కష్టపడే స్వభావం కలవారని కొనియాడారు. “పశ్చిమగోదావరి జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం, గౌరవం ఉన్నాయి. ఈ ప్రాంత రైతుల కష్టం, పట్టుదల రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది” అని అన్నారు. రైతు కష్టాలపై మాట్లాడిన ముఖ్యమంత్రి, “గొడ్డలి పట్టే చేతికి నాగలి పట్టే రైతు బాధ అర్థం కాదు. కోడి కత్తి డ్రామాలు ఆడేవారికి వరి కోత కష్టం తెలియదు. రైతు చెమటతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది'' అని వ్యాఖ్యానించారు. ఆక్వారైతులుఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుందని, వాటి పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలురూపొందిస్తున్నామని హామీ ఇచ్చారు. వ్యవసాయం, ఆక్వా రంగాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, “కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రసాదం విషయంలో జరిగిన తప్పిదాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. అలాంటి చర్యలకు పాల్పడిన వారు ఈ జన్మలోనే వాటి ఫలితాలనుఅనుభవిస్తారు'' అనిచంద్రబాబు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. రైతుల భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించే ఈ కార్యక్రమంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కావలిలో మైనింగ్ మాఫియా దందా: ఆర్డీవోను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి





కావలి పెన్ పవర్ జూన్ 8. కావలి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా సాగుతున్న గ్రావెల్, మట్టి అక్రమ దందాపై మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన కావలి ఆర్డీవో డి ఎలిషాను స్వయంగా నిలదీసి, అక్రమ మైనింగ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రీవెన్స్ డే (స్పందన) సందర్భంగా వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆర్డీవో ఎలిషా స్పందిస్తూ.. తనకు సమయం లేదని, వీడియో కాన్ఫరెన్స్ ఉందంటూ, ఒంటిగంట తర్వాత మాట్లాడతానని అసహనం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ప్రశ్నల వర్షం: “స్వయంగా ఒక మాజీ ఎమ్మెల్యేగా తానే స్వయంగా వచ్చి కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోరా?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందన రోజే నిర్లక్ష్యమా?: ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేటాయించిన గ్రీవెన్స్ డే రోజున అర్జీ ఇస్తామన్నా తీసుకోకపోవడం ఏంటని నిలదీశారు. పట్టపగలే అక్రమ మైనింగ్ దందా కావలి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల్లో అక్రమ మైనింగ్, గ్రావెల్, మట్టి మాఫియా పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతోందని ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోపించారు. దీనిపై గత మూడు రోజులుగా తానే స్వయంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేసినప్పటికీ ఆర్డీవో, ఎమ్మార్వోలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. “ప్రజలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే దళారులకు అమ్ముడుపోయి వ్యవస్థలను పాడు చేయడం ఎంతవరకు సమంజసం?” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ అక్రమ తవ్వకాలకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అధికారులు తమకు ఏమీ తెలియనట్లు, సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. వారి నిర్లిప్త ప్రవర్తన చూస్తుంటే ఇరిగేషన్ శాఖ ఏ స్థాయిలో అవినీతిలో కూరుకుపోయిందో స్పష్టంగా అర్థమవుతోందని పేర్కొన్నారు గ్రావెల్ అక్రమ దందాపై అధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి తవ్వకాలను నిలిపివేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. త్వరలోనే వైసిపి పార్టీ కేడర్ మొత్తం నేరుగా మైనింగ్ జరుగుతున్న స్పాట్ లోకి వచ్చి అడ్డుకుంటుందని, అధికార పార్టీకి, అధికారులకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

# గుంటూరు పి.జి.ఆర్.ఎస్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి





గుంటూరు, పెన్ పవర్,జూన్ 8 గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ హాజరయ్యారు. ముఖ్యంగా పిజిఆర్ఎస్ లో ప్రజా సమస్యలు ఎక్కువ భాగం రెవిన్యూ విభాగానికి సంబంధించినవే ఉంటున్నందున ప్రత్యేక రెవిన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ కు చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేరుగా రెవెన్యూ క్లినిక్ లో ప్రవేశించారు. దాదాపు మూడు గంటలు రెవెన్యూ క్లినిక్ లో కూర్చుని వివిధ కౌంటర్ లలో వస్తున్న ఆర్జీలను పరిశీలించారు. ఆర్జీలను అధికారులు స్వీకరిస్తున్న తీరు, ప్రజలతో వ్యవహరిస్తున్న విధానం, స్పందిస్తున్న పరిస్థితిని గమనించారు. నేరుగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తరచుగా వచ్చే రెవిన్యూ సమస్యలను కులంకషంగా చర్చించారు. అర్జీదారుల నుండి వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది మధ్య సాధారణ అధికారిలా కూర్చుని ప్రజలకు వివరిస్తున్న తీరు, అందులో ఎదుర్కొంటున్న సమస్యలను గమనించారు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కూడా ప్రధాన కార్యదర్శితో పాటు పాల్గొని అర్జీలు స్వీకరించారు. దివ్యాంగులు ఎక్కడ ఉంటే అక్కడకే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలు విన్నవించుటకు కొంత మంది దివ్యాంగులు వచ్చారు. వీల్ చైర్ లలో కొంత మంది రాగా, కొంత మంది ఆటోలో వచ్చారు. వీరి పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ “మీరు ఎక్కడఉంటే..మేము అక్కడకే వస్తాం”అంటూ వారి వద్దకు వెళ్ళి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి యం. సాయికాంత్ వర్మ ,జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,డి ఆర్ ఓ షేక్ ఖాజావలి అధికారులు పాల్గొన్నారు.

# నవచేతన యాప్ పై అవగాహన



ముమ్మిడివరం పెన్ పవర్,జూన్ 8:మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్ పై సోమవారం అవగాహన కల్పించారు, ఈ అవగాహనా సదస్సు ముమ్మిడివరం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల లో టి.మీనా ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అధ్యక్షతన జరిగింది. కొత్తలంక పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ శ్రీ పూజ, ఏ వన్ అందరిత స్క్రీనింగ్ ద్వారా చిన్న పిల్లలలో ఆటిజం గురించి వివరంగా తెలియచేసారు . ఈ.ఓ. మీనా, ఆర్ బి ఎస్ కే 21 వ్యాధులపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కలుగచేశారు, సిహెచ్. పల్లవి బిడ్డపుట్టిన వెంటనే నవచేతన యాప్ ద్వారా స్క్రీనింగ్ చేసి ఏమయిన అనారోగ్య సమస్యలు ఉంటే తల్లికి తెలియచేసి వైద్యుల వద్దకు పంపించాలని తెలియచేసారు, తులసి కుమారి 0-5 సంవత్సరాల పిల్లలకు ఎత్తు, బరువు కరెక్ట్ గా తూచి తల్లులకు వారి పిల్లల పోషణ స్థితి పై అవగాహన కలుగజేయాలని తెలిపారు.

# కార్గో వ్యతిరేక ఉద్యమం...

**శ్రీకాకుళం,జూన్ 8, పెన్ పవర్:** అసెంబ్లీ ఎన్నికల్లో పలాస నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు గౌతు శిరీష. ఇప్పుడు ఆమెకే నియోజకవర్గంలో సరికొత్త సమస్యలు ఎదురవుతున్నాయట. పార్టీ పవర్‌లో ఉండటం, తమ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన, జిల్లా వాసి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉండటంతో పలాసకు ఓ మంచి ప్రాజెక్ట్ తీసుకురావాలని భావించారట ఎమ్మెల్యే. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి చేయటంతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించేలా ప్రాజెక్ట్ కోసం ప్రయత్నించారామె. ఆ క్రమంలోనే పలాస ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ పెట్టాలని నిర్ణయించారు. ఇక్కడికి ఆ ప్రాజెక్ట్ వస్తే ఉద్దానం ప్రాంతం అభివృద్ధి అవుతుందంటూ ప్రచారం మెదలు పెట్టారు. అందుకు అవసరమైన భూ సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ఎమ్మెల్యేగా గౌతు శిరీష కూడా స్థానికులతో మాటాడే ప్రయత్నం చేస్తున్నారట. కానీ పాలకులు చెబుతున్న అభివృద్ధి మాటల్ని స్థానికులు విశ్వసించడం లేదు. పైగా పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక ఉద్యమం మొదలైంది. మాకసలు అది వద్దే వద్దంటూ పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమావేశాల్లో సైతం మా ప్రాంతానికి కార్గో ఎయిర్‌పోర్ట్ అవసరం లేదని చెప్పేస్తున్నారు. అందుకు వాళ్ళ రీజన్స్ వాళ్ళకు ఉన్నాయి. పెద్దగా ఉపాధి అవకాశాలు ఇవ్వని కార్గో ఎయిర్ పోర్టు కోసం వేలాది ఎకరాల్లో ఉన్న జీడి, కొబ్బరి, మామిడి తోటల్ని పణంగా పెట్టేలేమన్నది స్థానిక రైతుల మాట. దీని గురించే ఇప్పుడు పలాసతో పాటు శ్రీకాకుళం జిల్లాలో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఉద్దానం ప్రాంతంలోని పల్లెల్లో చాపకింద నీరులా కార్గో వ్యతిరేక ఉద్యమం విస్తరిస్తోంది. పచ్చని తోటల్ని కొట్టివేయడం తమకు ఇష్టం లేదని అంటున్నారు రైతులు. కొందరైతే కాస్త డిఫరెంట్‌గా, ఇంకాస్త గట్టిగా తమ వాదన వినిపిస్తున్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఫ్యాక్టరీ లాంటిది ఏదైనా వస్తే... ఇష్టం లేకున్నా... భవిష్యత్ కోసం భూములు ఇస్తాంగానీ. కేవలం కార్గో ఎయిర్‌పోర్ట్ పేరుతో పరిమితమైన ఉపాధి దక్కుతుందంటే అలాంటి ప్రయోజనం లేని త్యాగాలకు మేం సిద్ధంగా లేమని తెగేసి చెబుతున్నారు. పైగా మా భూమిని లాక్కుని భూ బ్యాంక్ సిద్ధం చేసుకుంటామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని అంటున్నారు. ఈ వ్యవహారం మొత్తం అటుచేరి ఇటు చేరి స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషకు చుట్టుకుంటోందట. దశాబ్దాలుగా గౌతు ఫ్యామిలీకి అండగా నిలుస్తున్నారు ఇక్కడి ప్రజలు. సర్దార్ గౌతు లచ్చన్నకు ఉన్న పేరు గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. ఆయన కుమారుడు గౌతు శివాజీ సుదీర్ఘకాలం

ఎమ్మెల్యేగా పనిచేయటంతో పాటు, మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కానీ... శివాజీ కుమార్తె అయిన శిరీషకు రాజకీయ పరిణితి లోపించిందని, ప్రజల మనోగతాన్ని తెలుసుకోలేకపోతున్నారన్న మాటలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వెళితే... వాళ్ళకు మంచి చేయాలనుకోవడం ఏమోగానీ... భవిష్యత్‌లో ఇబ్బందులు మాత్రం తప్పవంటూ టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులే హెచ్చరిస్తున్నారు. దీనిపై వైసీపీ కూడా ప్రశ్నాస్త్రాలు సంధిస్తోంది. మూలపేట పోర్ట్ దగ్గర వేలాది ఎకరాల భూమి సిద్ధంగా ఉన్నప్పుడు దానికి దగ్గర్లోనే... ఇలా మరో భూ సేకరణ అవసరమా అన్నది ఫ్యాన్ క్వశ్చన్. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే కూడా ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్టు తెలుస్తోంది. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా... తమ ప్రాంతానికి వచ్చిన ప్రాజెక్ట్ విషయంలో అడుగు ముందుకేయాలా? లేక ప్రజాభీష్టం పేరుతో ఆపేయాలో అర్థంగాక గందరగోళంలో ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రాజ్యసభ ఎన్నికల కోసం పక్కా వ్యూహం

**విజయవాడ,జూన్ 8, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ లెక్క తేలింది. టిడిపి నుంచి ముగ్గురు.. జనసేన నుంచి ఒకరు ఖరారు అయ్యారు. టిడిపి నుంచి సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ పేరు ఖరారు చేశారు.టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలో పక్కా వ్యూహం అమలు చేసినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణలు, ప్రాంతాలవారీగా బ్యాలెన్స్ చేయడం, పార్టీకి ఉన్న నమ్మకమైన కేడర్ కు ప్రాధాన్యత ఇవ్వడం అనే అంశాల ఆధారంగా ఈ ముగ్గురి ఎంపిక జరిగింది. కాపు బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యమిస్తూనే.. విద్యారంగంలో గుర్తింపు ఉన్న వ్యక్తులకు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన యువనాయకత్వానికి ఈసారి పెద్దపీట వేశారు. బిజెపి, జనసేన నాయకత్వంతో మాట్లాడిన తర్వాత మాత్రమే తుది నిర్ణయం తీసుకున్నారు. ముగ్గురు ఎంపిక వెనుక పార్టీ పట్ల విధేయత దాగి ఉంది. ముఖ్యంగా ముగ్గురు నారా లోకేష్ కు అత్యంత సన్నిహితులు కావడం విశేషంసానా సతీష్ కు మరోసారి కొనసాగింపు లభించింది. గత కొంతకాలంగా పార్టీలో ఆయన క్రియాశీలకంగా ఉన్నారు. పారిశ్రామిక వ్యాప్తంగా కూడా గుర్తింపు ఉంది. నిత్యం నారా లోకేష్ వెంట ఉండేవారు. ఆయన పాదయాత్ర చేసిన సమయంలో కూడా కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. భాష్యం రామకృష్ణ తెర వెనుక రాజకీయ సేవలు అందిస్తూ వచ్చారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా సహకారం అందించారు. మొన్నటి ఎన్నికల్లో గుంటూరు ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వీలు పడలేదు. రాజ్యసభ పదవి దక్కింది. ఇక చింతకాయల విజయ్ గురించి చెప్పనవసరం లేదు. తండ్రి మాదిరిగానే దూకుడు కలిగిన నేత. ఐటీడీపీకి విశేష సేవలు అందించారు. ఆయనకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా యువతకు, పార్టీ నమ్మకస్తులకు చంద్రబాబు సరైన గుర్తింపు ఇచ్చారని చర్చ జరుగుతోందిఈ ముగ్గురి ఎంపిక వెనుక ఉన్న అసలు వ్యూహం లోకేష్. పార్టీలో యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. మొన్న పొలిట్ బ్యూరోతో పాటు అన్ని రకాల కార్యవర్గాల్లో యువతను నియమించారు. ఇప్పుడు రాజ్యసభలో సైతం ఈ ముగ్గురు యువ నాయకులను తీసుకున్నారు. పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కీలక నియామకం చేపట్టారు. ఉత్తరాంధ్ర నుంచి విజయ్ ను తీసుకోవడం విశేషం. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం, యువనేత కావడంతో చివరి నిమిషంలో ఆయన వైపు మొగ్గు చూపారు చంద్రబాబు. మొత్తానికి అయితే సుదీర్ఘ కసరత్తు తరువాత చంద్రబాబు రాజ్యసభ సభ్యులను ఎంపిక చేయడం విశేషం.

## కర్నూలులో వైసీపీ వర్సెస్ వైసీపీ

**కర్నూలు,జూన్ 8, పెన్ పవర్:** కర్నూలులో అధికార పార్టీ, ప్రతిపక్షం పోరు కాస్త..వైసీపీ వర్సెస్ వైసీపీ అన్నట్టు మారిపోయింది. టీడీపీలోని ఒక వర్గం పరోక్షంగా ప్రతిపక్ష నేతల మధ్య మంట పెట్టిందనే ప్రచారం జరుగుతున్న వేళ..కర్నూలు వైసీపీలో అంతర్గత పోరు వీధికెక్కుతోంది. ఏకంగా సోషల్ మీడియా వేదికగా నాయకులు దుమ్మెత్తి పోసుకోవడం హాట్ టాపిక్ అవుతుంది. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ మధ్య సోషల్ మీడియా వార్ ఒక రేంజ్‌లో నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ కర్నూలు సీటు మైనారిటీకి వెళ్తుందని ఎస్వీ మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని.. టీడీపీ కన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ వర్గం తనపై కక్ష కట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు అహ్మద్ ఖాన్వారం పది రోజుల క్రితం కర్నూలు వేదికగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎస్వీ మోహన్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మధ్య మాటలు మంటలు చెలరేగాయి. అవి అలా చల్లారాయో లేదో ఇప్పుడు వైసీపీలో అంతర్గత పోరు కాక రేపుతోంది. పార్టీ కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడితో, ఎస్వీ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఫోన్‌లో మాట్లాడిన మాటలు ఇప్పుడు బయటికి వచ్చాయి. వాయిస్ రికార్డ్ చేసిన ఐటీడీపీ ప్రతినిధి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అంతకు ముందు కర్నూలులో ఎస్వీ మోహన్ రెడ్డి, జక్కంపూడి రాజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేసిన ఆందోళన విషయంలో కూడా అహ్మద్ ఖాన్ ఎస్వీకి వ్యతిరేకంగా కామెంట్స్ చేశారు. ఆయన వైసీపీలో వెనుకబడ్డారని, దాన్ని నిలబెట్టుకోడానికి నానా తంటాలు పడుతున్నాడని అహ్మద్ ఖాన్ అన్నట్లుగా చెబుతున్నారు.కర్నూలులో వైసీపీ చేపట్టిన ఆందోళనలో జక్కంపూడి రాజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాత్రమే హైలైట్ అయ్యారంటూ ఐటీడీపీ ప్రతినిధితో ఫోన్ కన్వర్జేషన్‌లో మాట్లాడారు వైసీపీ నగర అధ్యక్షుడు అహ్మద్ ఖాన్. ఎస్వీ మోహన్ రెడ్డి వన్ మ్యాన్ షో చేస్తున్నారంటూ సొంత పార్టీ నేతపై నెగెటివ్ కామెంట్స్ చేశారాయన. సరిగ్గా ఈ పాయింట్స్‌నే తమకు అనుకూలంగా మల్చుకునేందుకు టీడీపీ వ్యూహాలు రచిస్తోంది. వైసీపీలో అంతర్గత విభేదాలు గట్టిగా ఉన్నాయని ప్రాజెక్ట్ చేస్తూ..ఆడియో రికార్డ్‌ను పోస్ట్ చేసింది టీడీపీ సోషల్ మీడియా టీమ్. ఇదే ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలో మంటలు పుట్టిస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడికి వ్యతిరేకంగా కర్నూల్ నగర అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలతో క్యాడర్లో అయోమయ పరిస్థితి ఏర్పడింది. అటు ఎస్వీకి చెందిన సోషల్ మీడియా టీమ్ కూడా అహ్మద్ అలీఖాన్ పేరు ప్రస్తావించకుండా కొన్ని పోస్ట్‌లు పెట్టడం కలకలం రేపుతోంది. మరికొందరు సోషల్ మీడియాలోనే అహ్మద్ అలీఖాన్‌ను నిలదీస్తున్నారు.కర్నూలు వైసీపీలో ముగ్గురు కీలక నేతలు యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, హఫీజ్ ఖాన్, నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ మూడు గ్రూప్‌లు విడిపోయి యాక్టివిటీ నడిపిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు హఫీజ్ ఖాన్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా పోరు మాత్రం ఆగడం లేదు. అది చాలదన్నట్లుగా అహ్మద్ ఖాన్ వాయిస్ రేజ్ చేయడంతో పాటు ఆయన ఆడియో కాల్ టీడీపీ సోషల్ మీడియా టీమ్‌కు చిక్కడం మరింత చర్చనీయాంశంగా మారింది. రాయలసీమకు ముఖద్వారంగా ఉన్నా కర్నూలు వైసీపీలో నడుస్తున్న అంతర్గత పోరుపై పార్టీ అధిష్టానం ఎలా రియాక్ట్ అవుతుందో వేచి చూడాలి మరి.

## సైలెంట్ మూడ్ లోకి ఫైర్ బ్రాండ్లు

**కడప,జూన్ 8, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కొనసాగుతోంది. ఎవరి వల్ల పార్టీకి చెడ్డ పేరు వచ్చిందో.. వారు ఇప్పుడు యాక్టివ్ అవుతున్నారు. పార్టీలో సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. ఈ భిన్న వాతావరణంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. 2019 నుంచి 2024 మధ్య కొంతమంది నేతల వ్యవహార శైలితోనే పార్టీకి ఈ రకమైన ఇబ్బందులు వచ్చాయి. ప్రారంభంలో వారి మాటలు గొప్ప ఫ్యాషన్ గా అనిపించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షించాయి. కానీ రాను రాను ఆ నేతల తీరుతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనస్థితికి చేరుకుందనేది పార్టీ క్యాడర్ కు తెలిసింది. పార్టీలో సీనియర్లు మౌనం వహించి.. దూకుడు కలిగిన నేతలు మాటలు పార్టీకి చేటు తెచ్చాయి అని ఆలస్యంగా తెలిసింది. అప్పటికే మూల్యం చెల్లించుకుంది పార్టీ. అయితే ఇప్పుడు క్యాడర్ తెలుస్తుంది కానీ.. నాయకత్వం తెలుసుకోకపోవడం పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్లుగా గుర్తింపు సాధించారు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్, పేర్ని నాని, అంబటి రాంబాబు, ఆర్కే రోజా, జోగి రమేష్, గుడివాడ అమర్నాథ్, సిదిరి అప్పలరాజు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది జూనియర్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారు. వారి మాటలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎంతో ఇష్టంగా ఉండేవి. అయితే వారి మాటలు తటస్థులతోపాటు విద్యాధికులపై విపరీతంగా ప్రభావం చూపించాయి. దాని ఫలితమే 2024 ఎన్నికల్లో దారుణ పరాజయంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేటు తెచ్చిన ఆ దూకుడు నేతలను జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టినట్లు కనిపించారు ప్రారంభంలో. గత అనుభవాల దృష్ట్యా సీనియర్ల సేవలను వినియోగించుకుంటానని జగన్ చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే సీనియర్లుగా ఉన్న ధర్మాన, బొత్స లాంటి నేతలు మాట్లాడడం ప్రారంభించారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. కానీ ఆ సరదా ఆ సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఎవరైతే బూతులు మాట్లాడారో.. అడ్డగోలుగా వ్యవహరించారో.. అటువంటి నేతలు మళ్లీ తెరపైకి వస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి వారికి ప్రాధాన్యమిస్తున్నట్టు కనిపిస్తున్నారు. దీంతో సీనియర్లుగా ఉన్న ధర్మాన లాంటి వారు మళ్లీ మౌనం పాటిస్తున్నారు. ఇలా అయితే కష్టమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిట్టూరుస్తున్నారు.

# అమరావతి కోసం వైసీపీ లీగల్ ఫైట్...



**విజయవాడ,జూన్ 8, పెన్ పవర్:** అమరావతిలో రాజధాని నిర్మాణం ఒక ఎత్తయితే... అందుకోసం భూములు ఇచ్చిన రైతుల సమస్యలు మరోఎత్తు. ఒకవైపు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుంటే... ఇంకోవైపు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, రెండో విడత భూ సమీకరణకు సంబంధించిన సమస్యలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. సరిగ్గా ఇక్కడే కొత్త అస్త్రాలకు పదును పెడుతోందట ప్రతిపక్ష పార్టీ. బాధిత రైతుల తరపున వైసీపీ డైరెక్ట్‌గా యాక్షన్‌లోకి దిగే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తోంది. దానికి సంబంధించి ఆగమేఘాల మీద పార్టీ తరపున ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు ఉదాహరణ అంటున్నారు పరిశీలకులు. రాజధాని ప్రాంతానికి చెందిన కొందరు రైతులు తాజాగా వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను కలిశారు. వాళ్ళు తమ సమస్యల్ని చెప్పిన వెంటనే పార్టీ కమిటీలు ఏర్పాటవడం చూస్తుంటే... ఈ విషయలో విపక్షం ఎంత సీరియస్‌గా ఉందో అర్థమవుతోందని అంటున్నారు ఈ వ్యవహారాలను దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. అమరావతి రైతుల సమస్యల్ని క్షేత్రస్థాయి పరిశీలించడం కోసం పార్టీ తరపున కీలకమైన సీఆర్డీఏ కమిటీ ఏర్పాటైంది. బలవంతపు భూ సమీకరణకు తాము వ్యతిరేకమని.. తాము అధికారంలోకి వచ్చాక అవసరమైతే భూముల్ని తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామని జగన్ చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.ప్రభుత్వం చెబుతున్నట్టు అమరావతిలో అంతా పారదర్శకంగా ఏమీ లేదని, చాలా మందికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే వైసీపీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందని అంటున్నారు. 400 మందికి పైగా రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇంకా కేటాయించాల్సి ఉందని చెప్పుకుంటున్నారు. కొన్ని భూములపై కోర్టు కేసులు కొనసాగుతుండగా.. వాటి పరిష్కారం తర్వాతే ప్లాట్లు కేటాయిస్తామని అంటోందట ప్రభుత్వం. లంక భూములకు సంబంధించిన సమస్యలు కూడా ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని తెలుస్తోంది. రెండు వేలకుపైగా ప్లాట్లు వివిధ కోర్టు వివాదాల్లో ఉన్నాయనే చర్చ కూడా జరుగుతోంది. ఇలా అధికారికంగా వెలుగులోకి వచ్చిన సమస్యలతో పాటు.. బయటకు రాని ఇబ్బందులు కూడా చాలానే ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కోర్టులకు వెళ్లే స్థోమత లేక.. ప్రభుత్వాన్ని ఎదిరించే ధైర్యం చాలని చాలామంది రైతులు తమ సమస్యలను బయటపెట్టలేకపోతున్నారని వైసీపీ నేతలు గుర్తించినట్లు సమాచారం. అలాంటి వారికి అండగా ఉండి న్యాయ సహాయం అందించడమే లక్ష్యంగా ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని, అంబటి రాంబాబులతో పాటు దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, నందిగం సురేష్, దొంతిరెడ్డి వేమారెడ్డి, వనమా బాల వజ్రబాబులకు

ఈ కీలక కమిటీలో చోటు కల్పించారు. కోర్టుల్లో పోరాడేందుకు పార్టీ లీగల్ సెల్ నుండి పొన్నవోలు సుధాకర రెడ్డి లాంటి వాళ్ళను కూడా రంగంలోకి దించారు. ఇప్పటివరకు రాజధాని విషయంలో అధికార కూటమి వాదనలే ఎక్కువగా వినిపించాయని, అందుకే రైతుల సమస్యల పేరుతో వైసీపీ ప్రత్యామ్నాయ వేదికను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో రిటర్నబుల్ ప్లాట్లు అందని రైతులు, రెండో విడత భూ సమీకరణలో సమస్యలు ఎదుర్కొంటున్న వాళ్ళు, కోర్టుల చుట్టూ తిరగలేని బాధితులు.. ఇలా అన్ని వర్గాల వాళ్ళను సపోర్ట్ చేయడమే ప్రతిపక్ష పార్టీ అజెండాగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమరావతి రైతులు ఏం కోరుకుంటే అది చేస్తాం.. బలవంతపు భూసేకరణ అనేదే ఉండదు.. అవసరమైతే భూములు వెనక్కు ఇస్తాం. ప్రస్తుతానికి మనం చేయగలిగింది న్యాయ పోరాటం

మాత్రమేనన్న జగన్ మాటల చుట్టూ గట్టి చర్చలే జరుగుతున్నాయి. ఇదే సమయంలో తమ మావిగన్ ప్రతిపాదన అయితే అమరావతి ప్రాంత రైతుల నుంచి మరోసారి భూములు తీసుకోవాల్సిన అవసరం ఉండదన్న వాదనను తెరపైకి తెస్తోంది వైసీపీ. మొత్తం మీద అమరావతి రైతుల సమస్యలను కేంద్రంగా చేసుకుని వైసీపీ లీగల్ అస్త్రంతో డైరెక్ట్ వార్ డిక్లేర్ చేసినట్టేనన్నది విస్తృతాభిప్రాయం. భూ సమీకరణ బాధితులకు అండగా నిలవడం ద్వారా రాజధాని పేరుతో ప్రభుత్వానికి వస్తున్న మైలేజీకి బ్రేకులు వేయాలన్నది విపక్షం స్కెచ్‌గా కనిపిస్తోంది. మరి ఈ లీగల్ ఫైట్‌కు రైతులు కలిసి వస్తారా...? కూటమి ప్రభుత్వం ఎలాంటి కౌంటర్ ఉంటుందోనన్న ఆసక్తి పెరుగుతోంది పొలిటికల్ సర్కిల్స్‌లో.

# పార్టీలకతీతంగా భూ దందాలు

**నెల్లూరు, జూన్ 8, పెన్ పవర్:** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కావలి నియోజకవర్గంలో రకరకాల భూ దందాలు జరిగినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఔట్స్ వేశారు. అప్పటి అధికారులను మేనేజ్ చేసుకుని మరికొందరు ప్రభుత్వ, కాలువ భూములను పట్టా భూములుగా చూపించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దానికి సంబంధించి అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రధాన అనుచరుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి మీదే ఆరోపణలు ఎక్కువగా వచ్చాయి. ఆయనతో పాటు మరో నలుగురు వేసిన లేఔట్లపై కూడా ప్రస్తుతం విజిలెన్స్ దర్యాప్తు జరుగుతోంది. అధికారులు లోతుల్లోకి వెళ్ళి దర్యాప్తు చేస్తుండటంతో అక్రమార్కులకు వణుకు పుడుతోందట. ఆ క్రమంలోనే... వాళ్ళు సరికొత్త ఆలోచనలకు పదునుపెట్టే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం కలకలం రేపుతోంది. గత ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి గెలిచాక వైసీపీ హయాంలో వేసిన అక్రమ లేఔట్లపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే ఇటీవల ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అది తుది దశకు చేరుకుందనుకుంటున్న సమయంలో దర్యాప్తు అధికారుల మీద దౌర్జన్యాలు జరగడం కలరలం రేపుతోంది. వీటి వెనక స్థానిక టిడిపి నేతలు ఉన్నారన్న మాటలతో ఇంకా షాకవుతున్నారట స్థానికులు. అసలు అక్రమ లేఔట్లపై దర్యాప్తు ప్రారంభించిన విజిలెన్స్ అధికారులకు మొదట రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సహకరించలేదట. రికార్డులు ఇచ్చేందుకు కూడా కింది స్థాయి అధికారులు ఆసక్తి చూపలేదని తెలిసింది.చివరికి కలెక్టర్ ఆదేశాలతో రికార్డులు తెప్పించుకున్న విజిలెన్స్ అధికారులు సుమారు 78 లేఅవుట్లను పరిశీలించారు. ఇందులో చాలావరకు అక్రమాలు జరిగాయని ప్రాథమిక దర్యాప్తులో బయటపడిందని అంటున్నారు. ముగ్గురు వ్యక్తులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని సుమారు 300 ఎకరాల్లో అక్రమ లేఔట్లు వేసినట్టు ప్రాథమిక అంచనాకి వచ్చారట. ప్రభుత్వ భూములకు దొంగ పట్టాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు కూడా చేశారని.. వాటి విలువ ఇప్పుడు 100 కోట్లకు పైనే ఉంటుందని దర్యాప్తు అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలో.. దీని నుంచి తప్పించుకునేందుకు అప్పట్లో అక్రమాలకు పాల్పడ్డ వాళ్ళంతా ఇప్పుడు టిడిపి ద్వితీయ శ్రేణి నేతలతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారన్న ప్రచారం కావలిలో కాక రేపుతోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల బండారం విజిలెన్స్ ఎంక్వయిరీలో బయటపడుతూ ఉండడంతో ...వాళ్ళంతా ఉలిక్కిపడుతున్నారట. ఎలాగైనా దర్యాప్తును అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో అధికార పార్టీ నేతలకు టచ్ లోకి వెళ్లినట్టు చెప్పుకుంటున్నారు. ఆ టచ్చింగ్స్ కారణంగానే.... కావలి ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ... విజిలెన్స్ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని సొంత పార్టీలోనే మాట్లాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యేకి అత్యంత సన్నిహితంగా ఉన్న కీలక నేత ఒకరు.. ఇప్పుడు టిడిపి నేతలకు వెనకుండి గైడ్ చేస్తున్నారన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. మరోవైపు ఇప్పటికే అక్రమ లేఔట్లకు సంబంధించిన సూత్రధారులను గుర్తించిన విజిలెన్స్ అధికారులు.. వారికి సహకరించిన రియలెస్టేట్ బ్రోకర్స్, డాక్యుమెంట్ రైటర్ల వివరాలు సేకరిస్తున్నారట. దొరికిన వాళ్ళ నుంచి స్టేట్మెంట్స్ రికార్డు చేసే కార్యక్రమం కూడా నడుస్తోందని అంటున్నారు.అయితే విజిలెన్స్ విచారణకు సహకరించొద్దంటూ బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్స్‌ను కూడా సదరు సదరు కీలక నేతే బెదిరిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. దర్యాప్తు పూర్తి చేసి నెలాఖరులోపు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అధికారులు గట్టిగా పనిచేస్తుంటే.. అది పూర్తయితే తమపై క్రిమినల్ కేసులు పెట్టే ప్రమాదం ఉందని అక్రమార్కులు భయపడుతున్నారట. అందుకే... ఎంక్వయిరీని ఆలస్యం చేసేందుకు.. స్థానిక ద్వితీయ శ్రేణి టిడిపి నేతలను రెచ్చగొట్టి అధికారుల మీదకు పంపుతున్నారన్నది లోకల్ టాక్. మా లేఔట్స్ మీద విచారణ చేసే అధికారం ఎవరిచ్చారంటూ విజిలెన్స్ అధికారులను బెదిరించడం కూడా టిడిపి ద్వితీయ శ్రేణి నేతల ప్లాన్‌లో భాగమేనని, అక్రమార్కులే తెరవెనుక ఉండి వాళ్లని పురమాయిస్తున్నారన్న ప్రచారం కావలిలో జరుగుతోంది. టీడీపీ నాయకులు దాడి చేసిన వ్యవహారాన్ని ఇప్పటికే విజిలెన్స్ ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారట. సదరు నేతపై కేసు నమోదు చేసినప్పటికీ దీనికి సంబంధించి అటు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గానీ.. జిల్లా అధ్యక్షులు, అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గాని నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని సొంత పార్టీ నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. ఇన్ని ఆటంకాల మధ్య అక్రమ లేఔట్స్‌పై విజిలెన్స్ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా..? అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెడతారా అనేది ఉత్కంఠ గా మారింది.

# కెప్టెన్సీతో పాటు జట్టులో చోటు గల్లంతు.. ముంబై ఇండియన్స్‌ను వీడబోతున్న సూర్య భాయ్




**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యకుమార్ యాదవ్: గత కొంతకాలంగా సూర్యకుమార్ యాదవ్ కు పెద్దగా ఏదీ కూడా కలిసి రావట్లేదు.. ఈ ఏడాది తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2026 అందించినప్పటి నుంచి అతడికి కష్టకాలం మొదలైంది. అంతకు కొన్ని నెలల నుంచి ఫామ్ లేక ఇబ్బంది పడుతున్న సూర్య.. తీవ్ర విమర్శలని ఎదుర్కొన్నాడు. ఐపీఎల్ లోనూ తీవ్రంగా నిరాశపర్చడంతో.. తాజాగా భారత జట్టు టీ20 కెప్టెన్సీతో పాటు తుది జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. ఇక ఇప్పుడు అతడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది.

వచ్చే ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ జట్టుని వీడనున్నట్లు జోరుగా ప్రచారం కొనసాగుతుంది. చాలా ఏళ్లుగా ముంబైలో కీలక ఆటగాడిగా ఉన్న సూర్య భాయ్.. ఆ జట్టుకు గుడ్ బై చెప్పనున్నట్లు టాక్ నడుస్తుంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఇన్ స్టాలో ముంబైని అన్ ఫాలో చేసిన విషయం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. అంతేకాదు, అతడు ముంబైకి సంబంధించిన 100కు పైగా పోస్టులను తొలగించినట్లు సమాచారం. ప్రస్తుతం అతడి ఇన్ స్టాలో ఒక్క ఫోటో కూడా ముంబైకి సంబంధించినది లేదని ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. అది కూడా రోహిత్ శర్మ , మహేంద్ర సింగ్ ధోనీ )తో కలిసి దిగిన ఫోటోలు ఉండటం గమనార్హం.

సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ జట్టుని వీడాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే హార్దిక్ పాండ్యా కూడా.. ముంబైని వదిలి పెట్టాలని నిర్ణయించుకున్నాడని జోరుగా ప్రచారంద

నడుస్తుంది. కాగా ప్రస్తుతం సూర్య.. ఇన్ స్టాలో హార్దిక్ పాండ్యాను కూడా ఫాలో కాకపోవడం గమనార్హం. కాగా గత కొన్ని సీజన్లుగా దారుణ ప్రదర్శన చేస్తున్న ముంబై ఇండియన్స్ కూడా జట్టును ప్రక్షాళన చేయాలని చూస్తోంది. అందుకే కొత్త ప్లేయర్స్ తో జట్టును పునర్నిర్మించుకోవాలని డిసైడ్ అయినట్లు టాక్. దీనిపై కొన్ని రోజుల తర్వాత క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

# భారత్ చారిత్రాత్మక విజయం.. 93 ఏళ్లలో ఇదే ఫస్ట్ టైమ్!





**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ చండీగఢ్ లోని ముల్లన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారీ విజయం సాధించిన టీమిండియా ఒక అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. 1932 నుంచి అంతర్జాతీయ టెస్టులు ఆడుతున్న భారత జట్టుకు.. గత 93 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఇదే అత్యంత అతి పెద్ద విజయం కావడం విశేషం. ఆఫ్ఘనిస్థాన్‌ను ఫాలోఆన్ ఆడించి మరీ ఇన్నింగ్స్, 300 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా ఈ నయా రికార్డును సెట్ చేసింది.

93 ఏళ్ల కిందట మొదలైన భారత టెస్ట్ ప్రయాణంలో.. న్యూ చండీగర్ లోని ముల్లన్‌పూర్‌లో సాధించిన ఈ విజయం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దీంతో టీమిండియా ఆటగాళ్ల డామినేషన్‌కు క్రికెట్ ఫ్యాన్స్ అంతా సోషల్ మీడియాలో ఫుల్ ఖుషీ అవుతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్నీ విజయాలని భారత జట్టు అందుకోవాలని పేర్కొంటున్నారు.

**టెస్ట్ క్రికెట్ హిస్టరీలో భారత్ టాప్– 5 విజయాలు ఇవే:**

2026లో ఇన్నింగ్స్ & 300 రన్స్ –తేడాతో ఆఫ్ఘనిస్థాన్ పై భారత్ విజయం (ఆల్–టైమ్ నంబర్ 1 బిగ్గెస్ట్ విక్టరీ).

2018లో ఇన్నింగ్స్ & 272 రన్స్ –తేడాతో– వెస్టిండీస్ పై గెలిచిన భారత్

2018లో ఇన్నింగ్స్ & 262 రన్స్ తేడాతో– ఆఫ్ఘనిస్థాన్ పై విజయం సాధించిన టీమిండియా

– 2007లో ఇన్నింగ్స్ &239 రన్స్ తేడాతో– బంగ్లాదేశ్ పై భారత్ గెలుపు

2017లో ఇన్నింగ్స్ & 239 రన్స్ తేడాతో శ్రీలంకపై టీమిండియా విక్టరీ

# ఈ-గేట్స్ యాడ్ ప్రచారంలో కోహ్లీ.. లండన్‌లో ఉంటూ ఇండియాలో సలహాలా అంటూ ట్రోలింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ( మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాడు. కాకపోతే ఈసారి గ్రౌండ్ లో కొట్టిన పరుగుల వల్ల కాదు.. ఆయన చేసిన ఒక ప్రమోషనల్ యాడ్ వల్ల నెటిజన్లు ఓ ఆట ఆడేసుకుంటున్నారు. ఎయిర్‌పోర్టుల్లో ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ ఈజీగా అవ్వడం కోసం కేంద్ర హోంశాఖ తీసుకొచ్చిన 'ఈ–గేట్స్' (e-gates) ను పొగుడుతూ కోహ్లీ ఒక వీడియో చేశాడు. దీన్ని బీజేపీ తన అఫీషియల్ సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేయడంతో నెటిజన్లు కోహ్లీపై మీమ్స్‌తో చెలరేగిపోతున్నారు.

**నేను కూడా రెగ్యులర్ ఫ్లైయర్నే:**

ఈ ప్రమోషనల్ వీడియోలో కోహ్లీ మాట్లాడుతూ.. ఇండియన్ హోమ్ మినిస్ట్రీ తీసుకొచ్చిన ఈ–గేట్స్ వల్ల ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ స్మూత్‌గా మారింది. నేను కూడా ఎప్పుడూ ఇంటర్నేషనల్ ప్రయాణాలు చేస్తుంటాను.. ఈ ఈ–గేట్స్ రావడం వల్ల కౌంటర్ల దగ్గర గంటల తరబడి నిలబడే తొల్లి పూర్తిగా తప్పిపోయింది. ప్రాసెస్ చాలా స్పీడ్‌గా, ఎఫిషియంట్‌గా జరుగుతోంది.. నాలాంటి ట్రావెలర్స్ కోసం ఇంత మంచి సిస్టమ్ తెచ్చినందుకు మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్‌కు థాంక్స్ అని విరాట్ చెప్పాడు.

**లండన్ కనెక్షన్ పై నెటిజన్ల సెటైర్స్:**

ఈ వీడియో బయటకు రాగానే సోషల్ మీడియాలో నెటిజన్లు గట్టిగానే ట్రోలింగ్ చేస్తున్నారు. ఎందుకంటే విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో కలిసి లండన్‌లోనే సెటిల్ అయ్యాడనే టాక్ ఉంది. క్రికెట్ మ్యాచులు ఉన్నప్పుడు భారత్ కి రావడం.. మ్యాచులు ఆయిపోగానే ఫ్లైట్ ఎక్కి లండన్ వెళ్లడం ఆయనకి అలవాటుగా మారింది. కరెక్ట్ మొనగాడినే పట్టుకున్నారంటూ జనాలు జోకులు వేసుకుంటున్నారు. ఎందుకంటే కోహ్లీ కంటే ఎక్కువగా ఎయిర్‌పోర్ట్ ఇమ్మిగ్రేషన్ రూల్స్ ఎవరికి తెలుస్తాయి.. లండన్ ట్రిప్పులు వేసే కోహ్లీకి ఈ యాడ్ పక్కా సెట్ అయిందంటూ విపరీతంగా మీమ్స్ ట్రెండ్ చేస్తున్నారు.

**గాయం వల్ల ఆఫ్ఘన్ సిరీస్‌కు దూరం:**

ఇక క్రికెట్ విషయానికి వస్తే.. మొన్నటి ఐపీఎల్ 2026 ఫైనల్‌లో అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ను గెలిపించడానికి కోహ్లీ కష్టపడ్డాడు. ఆ మ్యాచ్‌లో 75 రన్స్ నాటౌట్‌తో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. రన్నింగ్ చేసేటప్పుడు కుడి తొడ కండరాల గాయం ఎక్కువైంది. ఆ ఇంజ్యూరీ తగ్గకపోవడంతోనే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు కోహ్లీ దూరమయ్యాడు. బీసీసీఐ కోహ్లీ ప్లేస్‌లో యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్‌ను రీప్లేస్‌మెంట్‌గా ప్రకటించింది.

# సమంత, సాయి పల్లవి కలిస్తే.. ఒక్క రిప్లై తోనే ఫుల్ హైప్!

స్టార్ హీరోయిన్లు సమంత, సాయి పల్లవి కలిసి ఒక సినిమాలో నటిస్తే ఎలా ఉంటుంది? ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే విషయం హాట్ టాపిక్ గా మారింది. దీనికి కారణం మా ఇంటి బంగారం సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఓ ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్. సామ్ లీడ్ రోల్ లో నటించి నిర్మించిన మా ఇంటి బంగారం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మూవీ టీమ్ ప్రమోషన్స్ ను ఇప్పటికే స్టార్ట్ చేసింది.అయితే ప్రమోషన్స్ లో భాగంగా సమంత రీసెంట్ గా ఓ వీడియోను షేర్ చేశారు. అందులో సినిమా కథ గురించి మాట్లాడుతూ.. అసలు మా ఇంటి బంగారం స్టోరీ మొదట సాయి పల్లవిని దృష్టిలో పెట్టుకుని రాశారని చెప్పారు. దర్శకురాలు నందినీ రెడ్డి కూడా ముందుగా సాయి పల్లవితో ఆ ప్రాజెక్ట్ చేయాలని భావించారట. కానీ ఆ సమయంలో సాయి పల్లవి వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో రిజెక్ట్ చేశారని సమంత తెలిపారు. ఆ తర్వాత కథలో కొన్ని మార్పులు చేసి తనకు తగ్గట్టు రూపొందించారని చెప్పారు. "ఈ సినిమాను నేను సెలెక్ట్ చేసుకోలేదు.. సినిమానే నన్ను ఎంపిక చేసుకుంది' అంటూ సామ్ చేసిన కామెంట్స్ ఫ్యాన్స్ ను ఆకట్టుకున్నాయి. అదే వీడియోను చూసిన సాయి పల్లవి వెంటనే రెస్పాండ్ అయ్యారు. సమంత ఇన్ స్టా స్టోరీని షేర్ చేస్తూ.. 'ఈ సినిమా సమంత చేయాల్సినదే. ఆమెకే బాగా సరిపోతుంది. సమంతకు, నందినీ రెడ్డికి నా విషెస్" అంటూ రాసుకొచ్చారు.అయితే ఆమె పోస్ట్ చివర్లో 'అవును.. త్వరలో' అంటూ ఇచ్చిన చిన్న మెసేజ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఒక్క మాటతో కొత్త చర్చ మొదలైంది. సమంత, సాయి పల్లవి కలిసి ఏదైనా కొత్త సినిమా చేయబోతున్నారా? లేక మరో ప్రాజెక్ట్ గురించి ఇద్దరూ ఇప్పటికే మాట్లాడుకున్నారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో మొదలయ్యాయి. దీనిపై ఇద్దరూ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోయినా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.నిజానికి సమంత, సాయి పల్లవి ఇద్దరూ యాక్టింగ్ కు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటారు. కమర్షియల్ సినిమాలతో పాటు కథకు ఇంపార్టెన్స్ ఉన్న చిత్రాల్లో కూడా తమదైన ముద్ర వేశారు. అందుకే వీరిద్దరూ కలిసి నటిస్తే బ్లాక్ బస్టర్ హిట్ మూవీ పక్కా అంటున్నారు సినీ ప్రియులు. మరోవైపు సమంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ కూడా ఉమెన్ ఓరియెంటెడ్ స్టోరీలపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది.దీంతో ఫ్యూచర్ లో సాయి పల్లవితో కలిసి ఏదైనా సినిమా చేసే అవకాశం ఉందా అనే చర్చ కూడా సాగుతోంది. ప్రస్తుతం అయితే దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఏదీ లేదు. కానీ సాయి పల్లవి చేసిన చిన్న కామెంట్ మాత్రం పెద్ద చర్చకు కారణమైంది. ఫుల్ హైప్ కూడా క్రియేట్ చేసింది. ఒకవేళ ఫ్యూచర్లో సమంత, సాయి పల్లవి కలిసి స్క్రీన్ పై కనిపిస్తే.. అది స్పెషల్ కాంబినేషన్ అవుతుందనడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.





సప్తమి గౌడ సాంప్రదాయ లుక్‌లో అద్భుతంగా, దేశవ్యాప్తంగా హృదయాలను గెలుచుకుంది





శ్రద్ధా దాస్ చీర అందం సోషల్ మీడియా అభిమానులను కట్టిపడేసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com